



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 230 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శనివారం 26 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 230 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SAT 26 APRIL 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur



# నీళ్లు ఆపేస్తే మోదీ శ్వాస ఆపేస్తాం..

- నీళ్లు ఆపేస్తే ఊరుకుంటామా... నీ శ్వాస ఆపేస్తాం... హిందువుల రక్తం పారిస్తాం: ప్రధాని మోదీకి హఫీజ్ సయీద్ వార్నింగ్
- ఇస్లామాబాద్ సభలో హఫీజ్ సయీద్ సంచలన వ్యాఖ్యలు
- పాకిస్థాన్‌కు నీళ్లు ఆపుతావా అంటూ మండిపాటు
- కశ్మీర్‌లో డ్యాం కట్టి నీళ్లు ఆపితే మేం ఊరుకుంటామా అని ఆగ్రహం

**పెన్ పవర్ డెస్క్:**"నీళ్లు ఆపేస్తే మోదీ శ్వాస ఆపేస్తాం. కశ్మీర్ నదుల్లో హిందువుల రక్తం పారిస్తాం. యుద్ధం మొదలు పెడతాం. మీ అంతు చూస్తాం" అంటూ వరల్డ్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, లష్కరే తోయిబా చీఫ్ హఫీజ్ సయీద్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన సభలో అతడు ఈ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్‌కు నీళ్లు ఆపుతారా, మీ ఊపిరి ఆపేస్తాం జాగ్రత్త అంటూ హఫీజ్ సయీద్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి హెచ్చరించాడు. సింధూ నదిలో నీళ్లకు బదులు

వివరాలు 2లో..

## పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన

# చేసిన డిప్యూటీ సీఎం పవన్

- సొంత నియోజకవర్గంపై పవన్ కల్యాణ్ దృష్టి
- 30 పడకల ఆసుపత్రిని మరింత అప్ గ్రేడ్
- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో పిఠాపురంను మరింత అభివృద్ధి చేస్తామన్న పవన్



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా, పిఠాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచుతూ చేపట్టిన నిర్మాణ పనులకు ఆయన నేడు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం 30 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకలకు పెంచడం ఈ అభివృద్ధి ప్రస్థానంలో ఒక భాగమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. "అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం" అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.పిఠాపురంలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి స్థాయిని పెంచుతున్నామని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సీఐడీ కస్టడీకి మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు



**పెన్ పవర్ డెస్క్:**బాలీవుడ్ నటి కాదంబరి జత్వానీని వేధింపులకు గురిచేసిన కేసులో మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులును పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా ఉన్న పీఎస్ఆర్ ను తమ కస్టడీకి అప్పగించాలంటూ సీఐడీ అధికారులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సీఐడీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్ పై కోర్టు సానుకూలంగా స్పందించింది.

వివరాలు 2లో..

## 'మత్స్యకారులకు చేయూత'..

# ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు



**పెన్ పవర్ డెస్క్:** శ్రీకాకుళం జిల్లాలో సీఎం చంద్రబాబు దశనివారం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో 'మత్స్యకారులకు చేయూత' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సముద్రంలో వేటకు విరామం సమయంలో మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సాయం కింద రూ. 20వేలు చొప్పున అందించనున్నారు. దీని ద్వారా 1,29,178 కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. ఈ మేరకు

వివరాలు 2లో..

# కోనసీమ జిల్లాలో... సీబీఐ అధికారులం అంటూ రూ.30 లక్షలకు టోకరా



- కోనసీమ జిల్లా కొత్తపేటలో భారీ సైబర్ మోసం
- విశ్రాంత ఉద్యోగినిని లక్ష్యంగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు
- సీబీఐ అధికారులమని ఫోన్, వీడియో కాల్‌తో బెదిరింపు
- కుమారులను చంపుతామని భయపెట్టి రూ.30 లక్షల వసూలు
- బాధితురాలి ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు

**పెన్ పవర్ డెస్క్:**అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో సైబర్ నేరగాళ్లు తెగబడ్డారు. తాము సీబీఐ అధికారులమని బెదిరించి, ఓ విశ్రాంత ఉద్యోగిని నుంచి ఏకంగా రూ. 30 లక్షలు కాజేశారు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే, కొత్తపేటకు చెందిన ఓ మహిళ ఇటీవల రిటైర్ అయ్యారు. ఆమె తన బ్యాంకు ఖాతాలో సుమారు రూ.30 లక్షల నగదు జమ చేశారు.

వివరాలు 2లో..

# ఉగ్రదాడిలో జనసేన క్రియాశీలక సభ్యుడు మరణించడం బాధాకరం

- ఏలూరు పాత బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించిన జనసేన
- ఉగ్రదాడిలో మధూసూధన్ మరణించడం బాధాకరమని వ్యాఖ్య
- ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు అందరం కలిసి ముందుకు సాగుదామని పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ ఏలూరు పాత బస్టాండ్ వద్ద జనసేన సభ్యులు మానవహారం నిర్వహించారు. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో మానవహారం నిర్వహించామని చెప్పారు.

వివరాలు 2లో..

# అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించిన చంద్రబాబు

- ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
- ప్రధాని మోదీతో సమావేశం
- వివిధ అంశాలపై చర్చ



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీ దాదాపు గంటన్నర పాటు సాగింది. ఈ సందర్భంగా ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రదాడిని చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఏపీ రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభం సందర్భంగా మే 2వ తేదీన తలపెట్టిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు

వివరాలు 2లో..

# ఈ సమయంలో ఇరు దేశాలు సంయమనం పాటిస్తే బెటర్

- పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించిన ప్రపంచ దేశాలు
- పౌరులపై దాడి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్న ఐక్యరాజ్యసమితి
- ఉద్రిక్తతల వేళ పాక్, భారత్ సంయమనం పాటించాలన్న ఐరాస

**పెన్ పవర్ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన పాశవిక ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండిస్తున్న విషయం తెలిసిందే. పర్యాటకులపై ముష్కరులు తూటాల వర్షం కురిపించడంతో 26 మంది ప్రాణాలు కోల్పోయిన



వివరాలు 2లో..

## ఎన్నారైలపై జగన్ విషం చిమ్ముతున్నారు

# విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని

- వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందన్న చిన్ని
- ఈ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని మండిపాటు
- అమరావతికి నిధులు రాకుండా జగన్ అడ్డుకుంటున్నారని విమర్శలు

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ హయాంలో ఏపీలో భారీ మద్య కుంభకోణం జరిగిందని విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని ఆరోపించారు. మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.



వివరాలు 2లో..

# నలుగురు కాదు... విజయవాడలో 10 మంది ఉగ్రవాదులు?

- ఏపీ రాజధాని ప్రాంతంలో ఉగ్రవాదుల కదలికలు
- నలుగురు ఉగ్రవాదులు ఉన్నట్టు రెండు నెలల క్రితం హెచ్చరించిన కేంద్ర నిఘా వర్గాలు
- మరో ఆరుగురు ఉన్నట్టు గుర్తించిన స్థానిక పోలీసులు



**పెన్ పవర్ డెస్క్:**విజయవాడలో నిషేధిత సిమి (స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా) సానుభూతిపరుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. కేంద్ర నిఘా సంస్థల నుంచి అందిన నిర్దిష్టమైన సమాచారం మేరకు, నగరంలో పది మంది అనుమానితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కార్యకలాపాలను నిశితంగా పరిశీలిస్తున్నారు.

సుమారు రెండు నెలల క్రితం, కేంద్ర నిఘా వర్గాలు నలుగురు అనుమానిత సిమి సానుభూతిపరులకు సంబంధించిన వివరాలను విజయవాడ పోలీసు కమిషనరేట్ అధికారులకు అందించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ సమాచారాన్ని అందుకున్న స్థానిక పోలీసులు, తమదైన శైలిలో దర్యాప్తును ముమ్మరం చేసి, మరో ఆరుగురు

వివరాలు 2లో..

# బోరుగడ్డ అనిల్ కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

- బోరుగడ్డ అనిల్ మధ్యంతర బెయిల్ పిటిషన్ తిరస్కరణ
- సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ, పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- గతంలో హైకోర్టును తప్పుదోవ పట్టించారనే కారణంతో తిరస్కరణ
- హైకోర్టులోనే తేల్చుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం సూచన.

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ మద్దతుదారుడు, రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ కు సుప్రీంకోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. బోరుగడ్డ అనిల్ కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. గతంలో మధ్యంతర బెయిల్ పొందిన సమయంలో న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించారనే కారణంతో ఈ పిటిషన్‌ను కొట్టివేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో బెయిల్ కోసం బోరుగడ్డ అనిల్ మళ్లీ హైకోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.
సుప్రీంకోర్టు ఆదేశాలతో ఆయనకు తక్షణ ఉపశమనం

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# రారెత్తిస్తున్న ఎండలు

ఆంధ్రప్రదేశ్ లో ఎండలు భగ్గుమంటున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండల దెబ్బకు జనం రారెత్తిపోతున్నారు. ఏప్రిల్ నెలలోనే రోహిణి కార్తెను తలపిస్తుంది. ఒకవైపు ఎండలు కాస్తుండగా, మరోవైపు అక్కడక్కడా వర్షాలు పడతాయని అమరావతి వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతాయని కూడా తెలిపింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటడంతో నేడు, రేపు నలభై ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరే అవకాశముందని కూడా పేర్కొంది. సాధారణంకంటే మరో రెండు డిగ్రీలు అదనంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అమరావతి వాతావరణ శాఖ కేంద్రం అలెర్ట్ జారీ చేసింది.

**అప్రమత్తం చేసిన...**

ప్రధానంగా వృద్ధులు, చిన్నారులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు ఇళ్ల నుంచి బయటకు రాకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. ఉదయం పది గంటలనుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ ఎవరూ బయటకు రాకపోవడమే మంచిదని, వడదెబ్బ తగిలే అవకాశముందని కూడా వాతావరణ శాఖ తెలిపింది. అయితే ఇదే సమయంలో ఈరోజు, రేపు ఉత్తర,కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడతాయని, దక్షిణ కోస్తాలో లో మాత్రం నేడు పొడి వాతావరణం నెలకొని ఉంటుందని చెప్పింది. రాయలసీమలో బలమైన ఈదురుగాలులుతో కూడిన వర్షాలు పడతాయని కూడా చెప్పింది.

**గరిష్ట స్థాయిలో...**

తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరగనున్నాయి. ఎండల తీవ్రత మరో రెండు రోజుల్లో అధికం కానుందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.సాధారణ ఉష్ణోగ్రతల కంటే రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతాయని పేర్కొంది. ఈరోజు కూడా ఉత్తర్ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీస్తాయని తెలిపింది. రాత్రి వేళ వాతావరణం మరింత పొడిగా మారి వేడెక్కనుందని, ఉక్కపోత కూడా ఎక్కువ కానుందని వాతా

వాతావరణ శాఖ చెప్పింది. అయితే అదే సమయంలో ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశముందని, అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు ఈదురుగాలులు కూడా వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు ముప్పయి నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని పేర్కొంది.

# కోనసీమ జిల్లాలో... సీబీఐ అధికారులం అంటూ రూ.30 లక్షలకు టోకరా

- మొదటి పేజీ తరువాయి

ఈ లావాదేవీని సైబర్ నేరగాళ్లు పసిగట్టారు. అనంతరం, వారు సదరు మహిళ వ్యక్తిగత వివరాలు సేకరించారు. ఆ తర్వాత, ఆమెకు ఫోన్ చేసి తాము సీబీఐ అధికారులమని పరిచయం చేసుకున్నారు. ఓ కేసు విషయంలో ఆమె ప్రమేయం ఉందని, తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని నమ్మబలికారు. అంతటితో ఆగకుండా, ఆమెకు వీడియో కాల్ చేసి, తాము చెప్పినట్లు డబ్బు ఇవ్వకపోతే ఆమె కుమారులను హతమారుస్తామని తీవ్రంగా బెదిరించారు. ఊహించని ఈ పరిణామంతో తీవ్ర భయాందోళనకు గురైన బాధితురాలు, వారు చెప్పిన సూచనల మేరకు ఆన్‌లైన్ ద్వారా విడతలవారీగా రూ.30 లక్షల మొత్తాన్ని వారు సూచించిన బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. డబ్బు మొత్తం బదిలీ చేసిన తర్వాత, అనుమానం వచ్చి ఆరా తీయగా తాను మోసపోయానని బాధితురాలు ఆలస్యంగా గ్రహించారు. వెంటనే తేరుకుని, జరిగిన మోసంపై కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సైబర్ నేరగాళ్లు ఉపయోగించిన ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాల వివరాల ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బెదిరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు.

# నీళ్లు ఆపేస్తే మోదీ శ్వాస ఆపేస్తాం..

- మొదటి పేజీ తరువాయి

మీ రక్తం పారిస్తామని సంచలన వ్యాఖ్యలు చేశాడు. మేం బంగ్లాదేశ్‌ను విడదీశామని ఢాకాలో నిలబడి చెబుతున్నారా? అని మోదీపై ధ్వజమెత్తాడు. ఇందుకోసం నువ్వా రక్తం ఇచ్చావని చెబుతున్నావ్ కదా అంటూ తీవ్ర విమర్శలు గుప్పించాడు. మేం మౌనంగా ఉండేది లేదని, నువ్వు అంటే మేమూ అంటామని హాఫీజ్ సయీద్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశాడు. కశ్మీర్‌లో డ్యాం కట్టి పాకిస్థాన్‌కు నీళ్లు ఆపుతారా, మేం ఊరుకుంటామని అనుకుంటున్నారా? అని మండిపడ్డాడు.

# ఈ సమయంలో ఇరు దేశాలు సంయమనం పాటిస్తే బెటర్

- మొదటి పేజీ తరువాయి

ఈ భీకర దాడిని ఐక్యరాజ్యసమితి కూడా ఖండించింది. ఈ నేపథ్యంలో ఆందోళనకర పరిస్థితిని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ నిశితంగా పరిశీలిస్తున్నారని ఐరాస అధికార ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ తెలిపారు. ఈ ఉగ్రవాద దాడిని ఐక్యరాజ్యసమితి తీవ్రంగా ఖండిస్తోందన్న ఆయన... ఈ సమయంలో పాక్, భారత్ సంయమనం పాటించాలని సూచించారు.

గురువారం మీడియాతో మాట్లాడిన స్టీఫెన్ దుజారిక్... "జమ్మూలో టూరిస్టులపై జరిగిన పాశవిక ఉగ్రదాడిని ఐక్యరాజ్యసమితి తీవ్రంగా ఖండిస్తోంది. పౌరులపై దాడి అనేది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ఈ ఆందోళనకర పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారు. భారత్, పాక్ సంయమనం పాటించాలని కోరుతున్నాం. ఇరుదేశాల మధ్య ఏదైనా సమస్య ఉంటే శాంతియుత చర్చల ద్వారా వాటిని పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నాం" అని ఆయన తెలిపారు.

ఇక, ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందంటూ ఆరోపించిన భారత్... సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. ఇదే విషయమై స్టీఫెన్ దుజారిక్ ను విలేకరులు ప్రశ్నించారు. ఈ ఉద్రిక్తతల వేళ నిబంధనలపై రెండు దేశాలు సంయమనం పాటించి, పరిస్థితులు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాయని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

# అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించిన చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

కావాలని ప్రధాని మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని, వాటికి ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుండడం తెలిసిందే. ఇందుకు సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సిద్ధం చేసింది. ప్రధానితో చంద్రబాబు భేటీలో అమరావతి అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు పురోగతి, రాష్ట్రానికి సంబంధించిన ఇతర కీలక ప్రాజెక్టులు, ఆర్థిక వనరులు, విభజన హామీలు వంటి పలు అభివృద్ధి అంశాలపై కూడా చర్చించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కేంద్ర సహకారం ఆశిస్తున్నట్లు సీఎం ప్రధానికి వివరించినట్లు తెలుస్తోంది. ప్రధానితో భేటీ సానుకూల వాతావరణంలో జరిగినట్లు సమాచారం.

**మోదీ రాక... భారీ ఏర్పాట్లకు ప్రణాళికలు**

అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వెలగపూడిలోని

సచివాలయం వెనుక భాగంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ బహిరంగ సభకు సుమారు 5 లక్షల మంది ప్రజలు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. అదే రోజున దాదాపు 30 వేల మందితో ఒక రోడ్‌షో నిర్వహించాలని కూడా యోచిస్తున్నారు. ఇందులో మోదీ, చంద్రబాబు పాల్గొంటారని తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రారంభమయ్యే లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు సూచికగా ప్రధాని మోదీ ఒక పైలాన్‌ను కూడా ఆవిష్కరించనున్నారు.

# నలుగురు కాదు... విజయవాడలో 10 మంది ఉగ్రవాదులు?

- మొదటి పేజీ తరువాయి

అనుమానితులను గుర్తించినట్లు సమాచారం. దీంతో మొత్తం పది మంది వ్యక్తుల కదలికలపై నిఘా వ్యవస్థను కేంద్రీకరించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ పది మంది అనుమానితులు నగరంలోని గొల్లపూడి, అశోక్ నగర్, లబ్బీపేట వంటి ప్రాంతాలలో నివాసం ఉంటున్నారని, వివిధ రకాల పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని గుర్తించినట్లు తెలిసింది. అయితే, ఇప్పటివరకూ వీరి నుంచి ఎలాంటి చట్టవ్యతిరేక లేదా అనుమానాస్పద కార్యకలాపాలు తమ దృష్టికి రాలేదని, అయినప్పటికీ వీరిపై నిఘాను నిరంతరం కొనసాగిస్తున్నామని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. గతంలో విజయవాడ నగరం మావోయిస్టులకు సైతం కీలకమైన షెల్టర్ జోన్‌గా

నిలిచిన అనుభవాలున్నాయి. ఈ నేపథ్యంలో, తాజా సమాచారంతో భద్రతా యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, అనుమానితులపై నిఘా కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

# సీఐడీ కస్టడీకి మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు

- మొదటి పేజీ తరువాయి

పీఎస్ఆర్ ను మూడు రోజుల కస్టడీకి అప్పగిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు కస్టడీకి అనుమతించింది. పీఎస్ఆర్ ను సీఐడీ అధికారులు మంగళవారం అరెస్ట్ చేసి బుధవారం ఉదయం విజయవాడ కోర్టులో ప్రవేశపెట్టారు. నటి వేధింపుల కేసులో పీఎస్ఆర్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. పీఎస్ఆర్ ఆంజనేయులును రిమాండ్‌కు ఇవ్వాలని సీఐడీ తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. ముంబై నటి వేధింపుల కేసులో సాక్ష్యాలు తారుమారు చేసేందుకు పీఎస్ఆర్ ప్రయత్నించారని

కోర్టుకు తెలిపారు. నటి వేధింపుల వెనుక ప్రణాళిక అంతా పీఆర్ఎస్ దే అని విశాల్ గున్నీ వాంగ్మూలం ఇచ్చారని తెలిపారు. విశాల్ గున్నీతోపాటు నాటి విజయవాడ సీపీ కాంతిరాణాను సీఎంఓకు పీఎస్ఆర్ పిలిపించారని ముంబై నటిపై తప్పుడు కేసు పెట్టి 42 రోజులు జైలులో ఉంచారని చెప్పారు. దీనిపై గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైందని కోర్టుకు వివరణ ఇచ్చారు.

## ఉగ్రదాడిలో జనసేన క్రియాశీలక సభ్యుడు మరణించడం బాధాకరం

- మొదటి పేజీ తరువాయి

ఈ దాడిలో జనసేన క్రియాశీల సభ్యుడు మధుసూధన్ మరణించడం బాధాకరమని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు అందరం కలిసి ముందుకు సాగాలని చెప్పారు. మన దేశం, మన రాష్ట్రం తర్వాతే మనందరం అని అన్నారు. దేశం కోసం, సమాజం కోసం అందరం కలిసి నిలడదామని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను మాట్లాడుతూ... కశ్మీర్ పర్యటనకు వెళ్లిన వారిని ఉగ్రవాదులు చంపడం దిగ్భ్రాంతికరమని చెప్పారు. తీవ్రవాదాన్ని అందరం కలిసి ఎదుర్కోవాలని అన్నారు.

## బోరుగడ్డ అనిల్ కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

- మొదటి పేజీ తరువాయి

లభించే అవకాశాలు మూసుకుపోయినట్లయింది.

మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో నమోదైన కేసు విచారణ కూడా కొనసాగుతోంది. 2023లో తెలుగుదేశం పార్టీ నాయకురాలు తేజస్విని ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి బోరుగడ్డ అనిల్‌ను పోలీసులు ఇటీవలే అనంతపురం కోర్టులో హాజరుపరిచారు.

## 'మత్స్యకారులకు చేయూత'.. ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం రూ.258 కోట్లు ఖర్చు చేయనుంది.

మధ్యాహ్నం 12.10 గంటలకు సీఎం చంద్రబాబు బుడగట్లపాలెంలోని అమ్మవారిని దర్శనం చేసుకుంటారు. అనంతరం మత్స్యకారులతో ముచ్చటిస్తారు. ఆ తర్వాత 1.50గంటలకు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభకు చేరుకొని మత్స్యకారుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఎచ్చెర్ల నియోజకవర్గంలోని 500 మంది కూటమి కార్యకర్తలతో సమావేశమవుతారు.

## ఎన్నారైలపై జగన్ విషం చిమ్ముతున్నారు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే ఎన్నారైలపై విషం చిమ్ముతున్నారని దుయ్యబట్టారు. ప్రవాసాంధ్రులపై విషం చిమ్మితే చూస్తూ ఊరుకోబోమని అన్నారు. ఏపీ రాజధాని అమరావతికి నిధులు రాకుండా జగన్ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని కేశినేని చిన్ని ఆరోపించారు. రాష్ట్రానికి, రాష్ట్రంలోని నిరుద్యోగులకు నష్టం చేకూరేలా వైసీపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

## నేషనల్ హెరాల్డ్ కేసు: సోనియా, రాహుల్ లకు నోటీసులు ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ

నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు తక్షణమే నోటీసులు జారీ చేయాలన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విజ్ఞప్తికి ఢిల్లీ కోర్టులో తాత్కాలికంగా బ్రేక్ పడింది. సోనియా, రాహుల్ లకు నోటీసులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈడీ సమర్పించిన పత్రాల్లోని లోపాలను సరిదిద్దాలని, కేసుకు సంబంధించి మరింత నిర్ధారణతో కూడిన సరైన పత్రాలను అందించాలని న్యాయస్థానం దర్యాప్తు సంస్థను ఆదేశించింది."పూర్తిగా సంతృప్తి చెందే వరకు నేను అలాంటి ఉత్తర్వులు జారీ చేయలేను" అని న్యాయమూర్తి స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ దశలో విచారణను ఆలస్యం చేయవద్దని, నోటీసులు జారీ చేయాలని ఈడీ తరపు న్యాయవాది కోరినప్పటికీ, న్యాయస్థానం అందుకు అంగీకరించలేదు. ఈ మేరకు కేసు తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది.నేషనల్ హెరాల్డ్ కేసులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏప్రిల్ 9వ తేదీన చార్జిషీట్ దాఖలు చేసిన విషయం విదితమే. సుమారు రూ. 5,000 కోట్ల మేర మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ ఈ చార్జిషీట్‌లో ఆరోపించింది. ఈ పరిణామం సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై క్రిమినల్ విచారణ ప్రారంభించే దిశగా ఈడీ వేసిన కీలక అడుగుగా పరిగణిస్తున్నారు. ఈడీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చార్జిషీట్‌లో ఐదుగురు వ్యక్తులు, రెండు కంపెనీలను నిందితులుగా పేర్కొన్నారు. వీరిలో గాంధీ కుటుంబానికి నియంత్రణ వాటా ఉన్న యంగ్ ఇండియన్ సంస్థతో పాటు, గాంధీ కుటుంబానికి సన్నిహితులుగా భావించే కాంగ్రెస్ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబే వంటి వారు ఉన్నట్లు తెలుస్తోంది. మనీలాండరింగ్‌కు సంబంధించిన లావాదేవీలు, నిధుల మళ్లింపును ధృవీకరించే పత్రాలను కూడా ఈడీ కోర్టుకు సమర్పించినట్లు సమాచారం.

గత కొన్నేళ్లుగా ఈ కేసుకు సంబంధించి సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు దివంగత కాంగ్రెస్ కోశాధికారులు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్‌లను కూడా ఈడీ గతంలో పలుమార్లు ప్రశ్నించింది. వారి వాంగ్మూలాలను కూడా ప్రాసిక్యూషన్ ఫిర్యాదులో చేర్చినట్లు భావిస్తున్నారు. తాజాగా కోర్టు ఆదేశాలతో, ఈడీ అదనపు పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. మే 2న జరిగే విచారణలో తదుపరి పరిణామాలు వెల్లడి కానున్నాయి.

# ఈ.వి.ఎం. గోదాములు తనిఖీ



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 25**

జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు స్థానిక మామిడిపాలెంలోని ఈ.వి.ఎం. గోదాములను తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీలలో భాగంగా శుక్రవారం ఈ గోదాములను సందర్శించారు. ఈ ప్రాంగణంలో కల్పిస్తున్న భద్రత, వాటికి సంబంధించి నిర్వహిస్తున్న రికార్డులను ఆయన పరిశీలించారు. గోదాము షట్టర్లకు వేసిన తాళాలు, వాటి సీలును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, ఇతర సిబ్బంది ఉన్నారు.

పెన్ పవర్ ప్రకాశం

# రాక్షస పాలనలో అన్నదాతలకు వెలకట్టలేని నష్టం

- రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- వేడుకగా వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందజేత
- రూ కోటి సబ్సిడీ యంత్ర పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలూరి
- అన్నదాత అనునిత్యం అండగా ఉంటాం
- పొగాకు రైతుల సమస్య పరిష్కారానికి కృషి
- టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి
- వికలాంగులకు ఎలక్ట్రికల్ వాహనాలు అందజేత
-పలువురు చిరువ్యాపారులకు తోపుడు బండ్లు
-తల సేమియా పిల్లలకు 15 లక్షలు అందించిన ఏలూరి
-ఎన్టీఆర్ స్టేడియాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సాంబన్న










**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 25**

వైసిపి రాక్షస పాలనలో అన్నదాతలకు వెలకట్టలేని నష్టం వాటిల్లిందని దాన్ని సరి చేయడం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో కూటమి ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు స్ప్రేయర్లు, నాగలి , గొర్రు, రోటవేటర్లను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం కోలాహలంగా సాగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం అనునిత్యం పనిచేస్తుందని వెల్లడించారు. రైతుల మేలు కోసం అనేక పథకాలకు ప్రభుత్వం రూపకల్పన చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. గత వైసిపి ప్రభుత్వం రైతాంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు సబ్సిడీ యంత్ర పరికరాలు డ్రిప్ ఇరిగేషన్ కు మంగళం పాడిందన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం రైతులకు చివరి భూములకు నిరందించేలా ప్రణాళికలు రచిస్తుందన్నారు. దీనిలో భాగంగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి బాధ్యత గల రైతులకు చివరి భూములకు నీరు అందేలా కృషి చేస్తుందన్నారు. కాలువ ఆధునీకరణ, మరమ్మత్తులు చేపడుతున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో కోటి రూపాయల వ్యయంతో రైతాంగానికి యంత్ర పరికరాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. దీనిలో 69 లక్షలు సబ్సిడీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. పొగాకు మద్దతు ధరకు కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పొగాకు రైతులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. ఈ సందర్భంగా రైతులకు యంత్ర పరికరాలు అందజేశారు.అనంతరం పర్చూరు లో ఎన్టీఆర్ స్టేడియాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. త్వరలో పనులన్నీ పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ట్రై సైకిల్ పంపిణీ...**

పర్చూరు మండలానికి చెందిన పలువురు దివ్యాంగులకు ఏలూరు చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రై సైకిల్ ను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. అలాగే వెలుగు సహకారంతో 10 లక్షల వ్యయంతో సబ్సిడీపై అందించిన కెమెరాలను ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా అందజేశారు. పలువురు డ్వాక్రా సభ్యులకు చెక్కులను అందజేశారు.

**రైతు మిత్ర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్.....**

పర్చూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు మిత్ర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెబన్ కట్ చేశారు. అనంతరం మిషనరీని పరిశీలించి, ప్యాకింగ్ తీరు, మార్కెటింగ్ తీరును వాసును అడిగి తెలుసుకున్నారు.

**హైవే పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి**

నాగులపాలెం సమీపంలో నూతన హైవే నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనులు చేపట్టాలని హైవే అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరద నీరు సక్రమంగా వెళ్లేలా, రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**మహిళా సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం...**

మహిళలకు స్వశక్తిపై ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. పర్చూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ల శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. మహిళలు కుట్టు మిషన్లలో ఆధునిక పద్ధతులను నేర్చుకోవాలని సూచించారు. కుటుంబానికి ఆసరాగా నిలిచేలా నూతన పద్ధతులను అవలంబిస్తూ ముందుకు సాగాలన్నారు. అనంతరం పర్చూరులోని నూతనంగా నిర్మాణం చేస్తున్న మసీదు పనులను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు.

**తల సేమియా బాధితులకు ఆర్థిక భరోసా...**

సాకేత్ ట్రస్టు ఆధ్వర్యంలో తల సేమియా బాధితులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేతుల మీదుగా 15 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ట్రస్టు చైర్మన్ శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ట్రస్టు నిర్వాహకులను అభినందించారు. సమాజ హితం కోసం తమవంతు బాధ్యతగా కృషి చేస్తున్న శ్రీనివాసరావును శాలువాతో అభినందించారు. అలాగే తల సేమియా బాధితులకు నిలుస్తున్న శ్రీధర్ను అభినందించారు.

**సీసీ రోడ్లు డ్రైన్ లను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి**

తిమ్మరాజుపాలెం లోనే బీసీ కాలనీలోని నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లు సైడ్ డ్రైన్లను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు వేగవంతంగా చేయాలని సూచించారు.

# 3 లక్షల సాముహిక గృహ ప్రవేశాలు లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 25**

రాష్ట్ర వ్యాప్తంగా జూన్ మాసంలో 3 లక్షల గృహాలకు సాముహిక గృహ ప్రవేశాలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, అందులో భాగంగా జిల్లాకు నిర్దేశించిన 8 వేల 839 ఇళ్ల నిర్మాణాలు మే, 31 వతేదీ నాటికి పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, మునిసిపల్ కమీషనర్లను, ఎంపిడిఓ లను, గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమావేశమై జిల్లా లో చేపట్టిన గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జూన్ మాసంలో 3 లక్షల గృహాలకు సాముహిక గృహ ప్రవేశాలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో మే, 31 వతేదీ నాటికి జిల్లావ్యాప్తంగా 8 వేల 839 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలనీ లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కేవలం 2 వేల 824 ఇళ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తి చేసి 32 శాతం మేర లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. ఇంకను 6,015 ఇళ్లు నిర్మించాల్సి ఉందన్నారు. ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, స్టేజి కన్వర్షన్ పై రోజు వారీ లక్ష్యాలను నిర్దేశించుకుని ఇళ్ళ నిర్మాణాలన పురోగతిని వేగవంతం చేయాలన్నారు. లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్న మండలాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిర్దేశించిన సమయంలో లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రూఫ్ లెవల్, రూఫ్ కాస్ట్ స్టేజ్ లో వున్న ఇళ్ళ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి అవి త్వరగా పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన లబ్దిదారులకు అందించే అదనపు ఆర్థిక సహాయంపై లబ్దిదారులకు అవగాహన కలిగించి, ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం అయ్యేలా ప్రత్యక శ్రద్ద తీసుకోవాలన్నారు. జన్ మన్ కార్యక్రమం కింద చేపట్టే గృహ నిర్మాణాలను త్వరగా పూర్తీ చేసేలా సంబంధిత మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గృహ నిర్మాణ లబ్దిదారులకు అందిస్తున్న 90 రోజుల పని దినాలు ప్రతి లబ్దిదారునికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, , మెప్మా పిడి శ్రీహరి, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ డా.కోడూరి వెంకటేశ్వర రావు, జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, గృహ నిర్మాణ శాఖ కు సంబంధించిన ఈఈ లు , డిఈ లు, ఎఈ లు తదితరులు పాల్గొన్నారు.



# కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి - అన్న నల్లూరి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 25**

కళాకారులను ప్రభుత్వాలే గుర్తించి పురస్కారాలను ఇవ్వడం అనేది నూటికి నూరు పాళ్ళు నిజం అని, అందునా మిడసలకు ఈ పురస్కారం రావడం అభినందనీయం అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు అన్న నల్లూరి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఒంగోలులోని సివియన్ రీడింగ్ రూమ్ ఆవరణలో నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అండ్ అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో కందుకూరి విశిష్ట పురస్కారాన్ని అందు కున్న ప్రముఖ నటులు మిడసల మల్లికార్జునరావు అభినందన సభను ఘనంగా నిర్వహించారు.సభకు కనమాల రాఘవులు అధ్యక్షత వహించారు. ప్రముఖ నటులు డా.పరాంకుశం కేశవా చార్యులు మాట్లా డుతూ పౌరాణిక నాటకాలను ప్రజలు మెచ్చే విధంగా చేయడం, చేయించడం లో మిడసల అభినందనీ యుడని కొనియాడారు. నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా.నాగభైరవ ఆదినారాయణ, అధ్యక్షులు మాట్లాడుతూ అధ్యక్ష హోదాలో ఉన్న సామాన్య కార్యకర్త గా పనిచేస్తూ ఉంటాడని ప్రశంసించారు. నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ మాట్లాడుతూ మల్లికార్జునరావు కళాకారులనందరినీ ఏకం చేసి ముందుకు సాగుతూ ఉంటాడని తెలిపారు.డా.నూనె అంకమ్మరావు జాతీయ అధ్యక్షులు కళామిత్రమండలి (తెలుగు లోగిలి) కుర్రా ప్రసాద్ బాబు, అధ్యక్షులు శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి పక్షాన మిడసలను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సివియన్ రీడింగ్ రూమ్ క్లబ్ అధ్యక్షులు ఈదుపల్లి గుర్నాథం, కార్యదర్శి కె రాధాకృష్ణ, కోశాధికారి ఆరిగ వీరప్రతాప్ , సింహాద్రి జ్యోతిర్మయి,యు.వి.రత్నం తదితరులు మిడసల సేవలను కొనియాడారు.సభకు ముందు రాజేష్ దంపతులు పాడిన పాటలు,చందూ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు చేసిన నృత్యాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి కోప్పోలు వెంకటేశ్వర్లు,మెడబలిమి సాంబశివరావు, దామవరపు ముసలయ్య, కోవెలకుంట్ల బాలకోట య్యలు నిర్వహణ సహకారాన్ని అందించారు. మిడసల మాట్లాడుతూ తనను ఇంత ఘనంగా సత్కరించిన కళాకారులు, కవులు, క్లబ్ సభ్యులు, ఇతరులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఉగ్రదాడిని నిరసిస్తూ ముస్లింల శాంతి ర్యాలీ






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 25**

జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాం లో పర్యాటకులపై ముష్కర ఉగ్రమూకల దాడిని ఖండిస్తూ ఒంగోలు నగరంలోని మీనా మసీదు, చిన్న మసీదు ముసల్లీలు శుక్రవారం మధ్యాహ్నం నమాజు అనంతరం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాద ముష్కరులు అమాయకులైన పర్యాటకుల పై దాడి చేసి అమాయకులను హతమార్చడం దుర్మార్గకరమైన చర్య అని పేర్కొన్నారు. మనిషి ప్రాణాన్ని తీయటం ఇస్లాంలో ఎక్కడ లేదని, నిజమైన ముస్లిం మనిషి ప్రాణాన్ని తీయడని ఈ చర్యను ముస్లిం సమాజం అంతా తీవ్రంగా ఖండించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మదీనా ఇండస్ట్రీస్ షేక్ అబ్దుల్ రషీద్,మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ మాబు, చిన్న మసీదు మాజీ ప్రెసిడెంట్ షేక్ కరీం,యం.డి. సాలీం, యం.డి. ముహఫీజ్, యం.డి అఫ్ఫాన్,షేక్ సందాని, షేక్ అన్వర్,నౌమాన్,ఆదిల్, గయాజ్, షేక్ అబ్దుల్ గని, షేక్ కరీం (వినుకొండ), బిరియాని హామద్,షేక్.ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు ఆరోగ్య కేంద్రంలో ఘనంగా మలేరియా దినోత్సవ వేడుకలు




**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 25**

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో శుక్రవారం నాడు మలేరియా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం సుగుణ కుమార్ ఆధ్వర్యంలో మలేరియా దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా సుగుణ కుమార్ ఆధ్వర్యంలో మలేరియా అవగాహన ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సుగుణ కుమార్ మాట్లాడుతూ దోమల ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందన్నారు దోమల నిర్మూలన ద్వారా మలేరియాను అరికట్టే వీలుంటుందని ఆయన చెప్పారు ప్రజలు దోమల నుండి రక్షణ పొందేందుకు పరిసరాల పరిశుభ్రత తో పాటు అవసరమైన జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన సూచించారు దోమలు కుట్టకుండా దోమతెరలు వినియోగించుకోవాలని డాక్టర్ సుగుణ కుమార్ చెప్పారు అలాగే మలేరియాతోపాటు పలు వ్యాధుల పట్ల డాక్టర్ సుగుణ కుమార్ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## టైలర్స్ సొసైటీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది - మంత్రి ఎస్. సవిత



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 25**

సంబంధిత శాఖ అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా టైలర్స్ సొసైటీలకు తగు న్యాయం చేస్తామని కూటమి ప్రభుత్వం లో టైలర్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చేనేత, జౌళి శాఖ మంత్రి యస్ సవిత హామీ ఇచ్చారు. శుక్రవారం తాడేపల్లి సెక్రటేరియేట్ లోని మంత్రి ఛాంబర్ లో ఏపి టైలర్స్ కోపరేటివ్ సొసైటీ ల పరిరక్షణ కమిటీ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. టైలర్స్ ఫెడరేషన్ ద్వారా ఏర్పాటు చేసుకొని వున్న సొసైటీల గురించి రాష్ట్రంలో టైలర్స్ కార్మికుల గుర్తింపు గురించి మంత్రికి నాయకులు వివరిచించారు. కోపరేటివ్ సొసైటీ ల పరిరక్షణ కమిటితో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి రాష్ట్రం లోని టైలర్స్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తానని మంత్రి మాట ఇచ్చినట్లు టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ నాయకులు తెలిపారు. మంత్రి ని కలిసిన వారిలో ఏపి టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీల పరిరక్షణ కమిటీ సభ్యులు ముఖ్య సలహా దారులు షేక్. అమిర్జాన్,అధ్యక్షులు పి. మల్లికార్జున రావు, గౌరవ అధ్యక్షులు తిరువూరి సత్యనారాయణ, కమిటీ సభ్యులు నందిగామ శ్రీనివాసరావులు ఉన్నారు.

# కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తూ..

### ముస్లిం జేఏసీ శాంతిరాలి.
### టెర్రరిజాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం .
### నల్ల రిబ్బన్లతో ముస్లింలు నిరసన .






**పెన్ పవర్, కంభం ఏప్రిల్ 25:**

కాశ్మీర్ లోని పహల్గాం లో పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని కంభం ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం కంభం జామియా మసీదు వద్ద నుండి బస్టాండ్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంభం పట్టణంలోని అన్ని మసీదుల నుండి ముస్లిం సోదరులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. దేశ సమైక్యతను చాటాలని వారు నినాదాలు చేశారు. కాశ్మీర్ లోని హవల్ గాం వద్ద పర్యాటకులపై జరిగిన దాడిని నిరసిస్తూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయక పర్యాటకులను హతమార్చిన ప్రతి పౌరుడు ఈ దాడిని ఖండించాలన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. పర్యాటక ప్రదేశం అయినా కాశ్మీర్ పర్యాటకుల మీద కక్షపూరితంగా ఉగ్రవాదులు దాడులు చేయడం అనేది చాలా దారుణమైన విషయం అన్నారు .దేశంలో ఉన్న ఉగ్రవాదులను అణిచివేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని తక్షణమే ఉగ్రవాద నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం మరిన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల నిర్మూలనకు ప్రపంచంలోని అన్ని దేశాలు మరింత కట్టుదిట్టంగా పనిచేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఉగ్రదాడి హేయం అని ఇటువంటి దాడిని ముక్తకంఠంతో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఖండించాలన్నారు. భార్య ఎదుట భర్తను చంపారని ఇలాంటి హింసకాండను సహించేది లేదన్నారు .ఈ కార్యక్రమంలో కంభం పట్టణ ముస్లిం జేఏసీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ వసతి గృహంలో మెరిసిన పేద ఆణిముత్యం

### *పదవ తరగతిలో 571/600 మార్కులు..*
### *వార్డెన్ శిక్షణ వలన మార్కులు సాధించానన్న విద్యార్థి..*

**బేస్తవారిపేట, పెన్ పవర్ ఏప్రిల్ 25**



బేస్తవారిపేట మండలం కోనపల్లి గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ రెక్కాడితే కానీ డొక్కాడని ఓ నిరుపేద దంపతులకు జన్మించిన జి.నారాయణ అనే విద్యార్థి గలిజేరుగుళ్ళ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ అదే గ్రామంలోని బి సి వసతి గృహంలో ఉంటున్నాడు. ఆ వసతి గృహంలో ఉండే క్రమశిక్షణ, ఉదయం సాయంత్రం స్టడీతో చదువులో ముందంజలో ఉండడం, అలానే రుచికరమైన భోజనం, పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం మరియు ప్రతి విషయంలో వార్డెన్ కొండా లక్ష్మికాంత్ రెడ్డి పర్యవేక్షణతో ఆహ్లాదకర వాతావరణంలో ఉండడం గలిజేరుగుళ్ళ హాస్టల్ ప్రత్యేకత. హాస్టల్ లోని విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పదవ తరగతి చదువుతున్న జి నారాయణ 2025 వ సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 571 మార్కులు సాధించి, గలిజేరుగుళ్ళ పాఠశాలకు, ప్రభుత్వ వసతి గృహానికి గొప్ప పేరు తీసుకొచ్చాడు. దీంతో నారాయణను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు హాస్టల్ వార్డెన్ కొండా లక్ష్మికాంత్ రెడ్డి ప్రశంసించారు.

**ప్రభుత్వం సహకరిస్తే ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరిక: నారాయణ**

మొదటగా మా వార్డెన్ కొండా లక్ష్మీకాంత్ రెడ్డి సారుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని నారాయణ అన్నాడు. అనంతరం నారాయణ మాట్లాడుతూ మా నాకు పెద్దపెద్ద చదువులు చదవాలని, మంచి స్థాయికి చేరుకోవాలని ఉందని, మా అమ్మ, నాన్న నిరుపేదలని, ప్రభుత్వం సహకరించాలని కోరుతున్నట్లు నారాయణ తెలిపాడు.

# ఉపాధి పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ సమీక్ష



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 25**

ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతి అమలుపై అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, డ్వామా అధికారులతో, ఎంపీడీవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులు చేపట్టడానికి వేసవి కాలం అనుకూలం అయినందున పనుల్లో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఉపాధి హామీ పథకాల కింద చేపట్టిన పనుల పురోగతి సాధించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతిపై అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. లేబర్ మొబిలైజేషన్ పైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. లేబర్ మొబిలైజేషన్ లో త్రిపురాంతకం, ముండ్లమూరు, తాళ్ళూరు, హెచ్ఎంపాడు, గిద్దలూరు మండలాలు లక్ష్య సాధనలో వెనుకబడి వున్నాయని, సంబంధిత ఎంపిడిఓ లు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. కూలీలకు రోజువారి సగటు వేతనం 307 తగ్గకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పుల్లలచెరువు, పెద్దారవీడు, దోర్నాల, దొనకొండ, పామూరు, జరుగుమల్లి, పిసిపల్లి, తాళ్ళూరు, వై పాలెం, అర్ధవీడు మండలాల్లో గత వారం కంటే ఈ వారం కూలీలకు రోజువారి సగటు వేతనం తగ్గిందని, ఈ మండలాల్లో సగటు వేతనం తగ్గడానికి గల కారణాలను జిల్లా కలెక్టర్, సంబంధిత ఎంపిడిఓ లను, ఎపిఓ లను అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన కారణాలపై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఉపాధి హామీ పనుల విధుల పట్ల కనీసం అవగాహన లేకపోతే ఎలా పని చేస్తారు, నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు, ఫారం పాండ్ల నిర్మాణాలు, ఇంకుడు గుంతల నిర్మాణాలను పూర్తి చేయుటకు ఎంపిడిఓ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణాలపై అవసరమైన మేరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. గ్రామాల్లో వర్షం పడి ఎక్కడైతే నీరు నిలుస్తుందో ఆ ప్రదేశాల్లో కమ్యూనిటీ ఇంకుడు గుంతలు నిర్మించేలా ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పియంఎస్బివై), జీవన జ్యోతి యోజన పథకాలను ఉపాధి హామీ కూలీలకు వర్తించేలా క్షేత్ర స్థాయిలో ఎంపిడిఓ లు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జోసెఫ్ కుమార్, ఎంపిడిఓ లు, ఏ.పి.డి.లు, ఏ.పి.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ముత్తుములను కలసిన డిఆర్డీఏ పి.డి.

**గిద్దలూరు ,పెన్ పవర్, ఏప్రిల్ 25**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ శుక్రవారం నాడు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో,పర్యవేక్షణలో నియోజకవర్గ పరిధిలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలు, స్వయం సేవా సంఘాల సభ్యురాళ్ళకు వెలుగు ప్రాజెక్ట్ ద్వారా అందిస్తున్న స్త్రీ నిధి రుణాలు, బ్యాంక్ లింకేజీ రుణాలు, సామాజిక పెట్టుబడి నిధి,తదితర అంశాలు మరియు ప్రభుత్వం ద్వారా జరిగే సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా డ్వాక్రా మహిళలకు అందించే షేడ్ నెట్స్, మరియు సబ్సిడీ రుణాలు, పీఎం అజయ్ రుణాల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. రుణాల సక్రమ రికవరీ 100 శాతం ఉండేలా క్షేత్ర స్థాయిలో విఓఏ లకు సమీక్షలు, ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు . ఆయన వెంట గిద్దలూరు క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్ కే లక్ష్మీ రెడ్డీ జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సాంకేతిక విధానాలపై వైద్య సిబ్బంది అవగాహన కలిగి ఉండాలి

### ప్రభుత్వ వైద్యాధికారి శరత్ చంద్ర




**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 25**

నూతన సాంకేతిక విధానాలపై వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర కోరారు శుక్రవారం నాడు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో క్షయ నిర్ధారణ పరీక్షలు జరిగాయి ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి శరత్ చంద్ర మాట్లాడుతూ వైద్యరంగంలో నూతన విధానాలు చోటుచేసుకుంటున్నాయన్నారు వాటిపై సరైన అవగాహన పెంచుకుంటే మరింత మెరుగుగా వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎం లు తదితరులకు సి వై టిబి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

# 9 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

### రూ:85740/- నగదు స్వాధీనం



**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 25:**

పేకాట శిభిరంపై దాడి చేసి 9 మంది పేకాటరాయుళ్లను స్థానిక పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలోని పూరేటిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో , స్పందించిన పోలీసులు గుడ్లూరు సర్కిల్ సిఐ జీ.మంగారవు ఆధ్వర్యంలో ఎస్సై వి.వెంకట్రావు మరియు పోలీస్ సిబ్బంది కలిసి పూరేటిపల్లి గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న శిభిరంపై రాత్రి సమయంలో దాడి చేసి, 9 మంది పేకాట ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి 85740/- రూపాయల నగదు, 8 సెల్ ఫోన్లు మరియు 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తొమ్మిది మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనదని ఎస్సై వి.వెంకట్రావు తెలిపారు. సీఐ మంగారావు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో గానీ, గుడ్లూరు మండలంలో గానీ పేకాట మరియు కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్టు సమాచారం తెలిస్తే, ఎవరైనా సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుచున్నామని, అటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ తెలియజేశారు.

# మలేరియా నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 25**

మలేరియా నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఒంగోలులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారితో మలేరియా నియంత్రణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీ ఒంగోలు కలెక్టరేట్ నుంచి నెల్లూరు బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ప్రతిఏటా ఏప్రిల్ 25వ తేదీన మలేరియా నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ ఏడాది మలేరియా నివారణ మనందరి బాధ్యత అన్న నినాదంతో జరుపుతున్నామన్నారు. మలేరియా వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. మలేరియా వ్యాధి నిర్ధారణ, సకాలంలో చికిత్స వంటి వాటితో నియంత్రించవచ్చన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మలేరియా నిర్ధారణ సౌకర్యాలు, చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయన్నారు. ఈ ర్యాలీ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, జిల్లా మలేరియా అధికారి డా. మధుసూదన్ రావు, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారికి మేల్ చాట్ వస్త్ర సమర్పణ

## - శనివారం శ్రీగిరిలో మద్దులూరి లక్ష్మీ వసుంధర బృందంచే వీణా వాదనం సంగీత కార్యక్రమం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 25**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శుక్రవారం హైదరాబాద్ కు చెందిన సుప్రీత్ బాలాజీ మేల్ చాట్ వస్త్రాలను సమర్పించారు.ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం చేయడంతో పాటు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మేల్ చాట్ వస్త్రాలను సమర్పించిన బాలాజీని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు , ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి అభినందించారు.

**శనివారం శ్రీగిరిలో మద్దులూరి బృందంచే వీణా వాదనం**

ఈ నెల 26 వ తేదీ శనివారం సాయంత్రం 7 గంటలకు శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మద్దులూరి లక్ష్మీ వసుంధర బృందంచే వీణా వాదనం సంగీత కార్యక్రమం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

# అంకాలమ్మ, పోలేరమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ఉగ్ర ప్రత్యేక పూజలు







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 25**

చంద్రశేఖరపురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలోని అంకాలమ్మ పోలేరమ్మ అమ్మవార్లకు పొంగళ్ళు సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పూజారులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు, మండల టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మన్నేపల్లి శ్రీనివాసులు, కదిరి నరసింహ, పిడుగు హరి నారాయణ, ఆలా తిరుపతయ్య, జనసేన నాయకులు వరి కూటి నాగరాజు, బొబ్బురి రమేష్, తోట చిన్న, చెరుకుపల్లి వెంకటరెడ్డి, అమడసాని బాలకేశవరెడ్డి, దొనపాటి మోహన్ రెడ్డి, పాలపర్తి నారాయణరావు, షేక్ రజ్జాబ్ బాషా, చిన్న కాశయ్య, పాలపర్తి వెంకటేశ్వర్లు ఉప్పలపాటి హరిబాబు నర్సింగ్ సాంబయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను పరిష్కారించాలి

## - కూటమి ప్రభుత్వానికి ఏపీజెఎసి అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు వినతి

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 25**

గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు పడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే న్యాయం జరుగుతుందని అనేక ఆశలు పెట్టుకున్న పెన్షనర్ల సమస్యల పరిష్కారదిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కూటమి ప్రభుత్వానికి ఏపీజెఎసి అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ అసోసియేషన్ భవన్‌లో బొప్పరాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల కోట్లాది రూపాయల బకాయిలను చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై ఉందని, ఈ దిశగా తక్షణం చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల మంది పెన్షనర్లు ఉన్నారని, పెన్షనర్లు కూటమి ప్రభుత్వం విజయంలో వారి పాత్ర ఎంతో ఉందని బొప్పరాజు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నామని అన్నారు. 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రిటైర్ అయిన రోజునే బెన్‌ఫిట్స్ ఇచ్చి పంపాలనే జి.ఒ. తీసుకురావటం జరిగిందని అది సక్రమంగా అమలు కాటంలేదన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ, డిఎలు, ఎరన్‌లీవ్, జిపిఎఫ్ లాంటి అనేక బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రాధాన్యత ప్రకారం రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన నగదు బకాయిలు ఇప్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పెన్షనర్లు అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న అదనపు పింఛన్‌కు గత ప్రభుత్వం కోత విధించిందని దీంతో పెన్షనర్లు తీవ్ర అన్యాయానికి గురయ్యారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అయిన గత ప్రభుత్వంలో అన్యాయానికి గురైన పెన్షనర్లకు న్యాయం చేయాలన్నారు. హెల్త్ కార్డులు పనిచేసేలా చూడాలన్నారు. ప్రజలకు అవసరమైన అనేక పౌరసేవలను



అందించేందుకు ప్రభుత్వం రెవెన్యూ శాఖ మీద నమ్మకం, భరోసాతో బాధ్యతలు అప్పగించటం జరిగిందని బొప్పరాజు అన్నారు. పారదర్శకంగా వేగవంతంగా జవాబుదారితనంగా పాలన అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెబుతున్నారని అన్నారు. రెవెన్యూ శాఖ తరపున పారదర్శక పాలన అందించటానికి తహశీల్దార్లు సిద్ధంగ ఉన్నారని, అయితే ప్రభుత్వం పనిచేయటానికి సరపడిన సమయం ఇవ్వాలని అన్నారు. టార్గెట్లు పెట్టి ఒత్తిడి చేయటం వల్ల పని వెనక్కి పోతుందని తెలిపారు. సరిపడిన నిధులు కేటాయించటం తోపాటు కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించటం, కనీసం చట్టాలపై అవగాహన, శిక్షణ కల్పించాలన్నారు. ఇవి లేనందున జవాబుదారితనం లేకుండా పోతుందన్నారు. సమావేశంలో ఏపీజెఎసి అమరావతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్, ఏపీ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిన్నిక మధుసూదనరావు, ఆర్. వాసుదేవరావు, కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, అమరావతి జెఎసి మహిళా విభాగం అధ్యక్షురాలు ఎన్. జయలక్ష్మి తోపాటు పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం


## ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 25**

శనివారం ఉదయం గం. 08:00 ల నుండి ఉదయ.౦. 11:00 వరకు గిద్దలూరు సబ్ డివిజన్ పరిధిలోని ఆకవీడు 33కె వి లైన్ మరమ్మతుల కారణంగా ఆకవీడు, జేపీచెరువు సబ్ స్టేషన్ పరిధిలోని ఆకవీడు,జేపీ చెరువు,చోళ్ళవీడు,అచ్చంపేట,చినగానిపల్లె, ఆరవీటికోట గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాము.కావున ఆ యా గ్రామాల ప్రజలు గమనించి సహకరించాలని ఒక ప్రకటనలో బి శేషగిరి రావు కోరారు.

# వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయండి


## తీగలేరు సర్వే కొరకు నిధులు కేటాయించాలి



**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 25**

పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి, టీ5 కాలువను పుల్లలచెరువు వరకు పొడిగించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకు సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత జీవనాడి అయిన పూల సుబ్బయ్య వెలుగొండ పోజెక్టుకు నిధుల కొరత వలన నత్తనడకన సాగుతుందని, సదరు ప్రాజెక్టు పూర్తి కావాలంటే సుమారు 4000 కోట్లు అవసరముందని సాంకేతిక నిపుణుల అంచనా. దురదృష్టవశాత్తు ఈ ఆర్థిక సంవత్సరం నిధులు కేటాయింపు చాలా స్వల్పంగా ఉన్నది ,ఈ విధమైన నిధులతో 2027 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేయటం అసంభవమన్నారు. కావున తమరు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు నీటి శాఖ మంత్రి తో సంప్రదించి కనీసం 2000 కోట్లు కేటాయించి యుద్దపాతిపదికన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాధం మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో గల తీగలేరు(టి5) కాలువను పుల్లలచెరువులోని చిన్నకండ్లేరు వరకు సర్వే నిర్వహించి, నిధులు కేటాయించి పనులు చేపట్టాలని, తీగలేరు వచ్చినట్లు అయితే సాగు, త్రాగు నీరు, కరువు కోరల నుంచి విముక్తి చెందటం కాక ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఖర్చు మిగులుతుందన్నారు. దానికి గాను వేసవిలో ట్యాంకర్లకు అయ్యే ఖర్చు, ముటుకుల లో ఉన్న సమ్మర్ స్టోరేజ్ కి పెట్టే ఖర్చు ప్రభుత్వానికి మిగులుతుందన్నారు. సత్వరమే తీగలేరు పనులు చేపట్టాలని ఆయన కోరారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపిన మండల వైసీపీ పార్టీ



**ఉలవపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 25:**

ఒంగోలులోని మల్లయ్య లింగయ్య భవన్ నందు సర్పంచుల సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు వీరభద్రాచారి అధ్యక్షతన నేషనల్ లోకల్ గవర్నమెంట్ చాంబర్, ఆంధ్రప్రదేశ్ గ్రామ స్వరాజ్య సాధన సమితి ఆధ్వర్యంలో జరిపిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమంలో ఉలవపాడు మండలం, చాగోల్లు గ్రామ సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్రశేఖర్ కు రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాతలు తమ చేతుల మీదగా ఉత్తమ స్థానిక నాయకత్వ సేవా పురష్కారాన్ని గురువారం అందజేశారు. ఈ సంధర్భంగా సర్పంచ్ సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్రశేఖర్ కు ఉలవపాడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నదని మండల వైసీపీ అధ్యక్షులు నన్నం పోతురాజు శుక్రవారం తెలియజేశారు.



# దివ్యాంగురాలు జీవనోపాధికి టిఫిన్ హోటల్ ఏర్పాటు

## - హోటల్ ప్రారంభించిన ప్రముఖ వ్యాపార వేత్త మండవ మురళీకృష్ణ

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 25**

సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు ప్రకాశం భవనం అన్న క్యాంటీన్ దగ్గర అంబేద్కర్ భవన్ రోడ్డు లో దివ్యాంగురాలు నాగలక్ష్మి కి టిఫిన్ హోటల్ ఏర్పాటు చేశారు. శుక్రవారం ప్రముఖ వ్యాపార వేత్త, సూర్య శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగురాలు నాగమణి ఇద్దరు పిల్లలతో ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఆర్థిక చేయూత కోసం సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించిందని, వెంటనే ఆమె జీవనోపాధికి దాతల సహకారంతో లక్ష అయిదు వేల రూపాయలు (1,05,000)తో టిఫిన్ హోటల్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష,ట్రస్ట్ చైర్ పర్సన్ షేక్ షహనాజ్, ట్రస్ట్ గౌరవ సభ్యులు మండవ సుబ్బారావు, మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు,సినీ నటులు దన్నారపు మస్తాన్ రావు, దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ దాడికి నిరసనగా మూడవరోజు శాంతియుత నిరసన తెలిపిన నేత్రపురి శ్రీరాం సేవక్

### కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహణ



**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 25**

నాలుగు రోజుల క్రితం జమ్మూకాశ్మీర్ సమీపంలోని పహల్గాం ఉగ్రవాదుల దాడిలో 27 మంది అమాయకపు ప్రజలు బలి అయిన విషయం అందరికీ తెలిసిందే, అందుకు నిరసనగా మండల కేంద్రమైన గుడ్లూరులో మూడో రోజు కూడా శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ నేత్రపురి శ్రీరామ్ సేవక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీ మెయిన్ రోడ్ లో ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నుంచి బస్టాండ్ సెంటర్లో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ఈ శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ జరిగినది. దీనిలో హిందూ సోదరులందరూ అధిక సంఖ్యలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొని, తమ నిరసనను తెలియజేశారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ నిరసనను తెలియజేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాలువ అచ్చమ్మకు నివాళులర్పించిన ఆమడసాని బాల కేశవరెడ్డి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 25**

చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామం నకు చెందిన టిడిపి మండల మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాలువ నరసయ్య నాయనమ్మ కాలువ అచ్చమ్మ మృతి చెందారు. ఈ విషయము మిత్రుల ద్వారా తెలియపరసగా వెంటనే టిడిపి నాయకులు అమడసాని బాల కేశవరెడ్డి మృతుని స్వగృహానికి వెళ్లి మృత దేహాన్ని పరామర్శించి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, విద్యా కమిటీ చైర్మన్ చందలూరి బాల కాశయ్య, అమడసాని కేశవరెడ్డి, ఇమ్మానుయేల్, మోసే, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మండల అధ్యక్షుడిగా మల్లికార్జున్ రెడ్డి.




**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 25**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పైరెడ్డిపాలెం గ్రామానికి చెందిన దుద్దుగుంట మల్లికార్జున్ రెడ్డి శుక్రవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా మల్లికార్జున్రెడ్డి మాట్లాడుతూ మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, వైసిపి పిఏసి సభ్యులు మాజీమంత్రి ఆదిమూలపు సురేష్ కి, వైసిపి ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని వినతి

**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 25**

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం 108 సిబ్బంది విశ్రాంతి భవనం ఏర్పాటు చేయమని తహసిల్దార్ వి. పుల్లారావు కు వినతి పత్రం అందించారు. తాసిల్దార్ పుల్లారావు మాట్లాడుతూ విశ్రాంతి భవనం కోసం పై అధికారులకు మాట్లాడి విశ్రాంతిభవనం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, పిల్లి వెంకటనారాయణ రెడ్డి, పల్లపోతు రమేష్ బాబు, పల్లపోతు వెంకట్రావు, మాదాల ప్రసాదు, దాసరి కృష్ణారావు, రమణయ్య, 108 సిబ్బంది కే వాసు బాబు, వి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 25**

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కలిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, పరిశ్రమల శాఖ అధికారులతో, ఎపిఐఐసి అధికారులతో సమావేశమై, జిల్లా లో అమలు జరుగుచున్న ఆంధ్రప్రదేశ్ సింగిల్ డెస్క్ పాలసీ 2015, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పియంఈజిపి), పిఎం విశ్వకర్మ యోజన, ఆంధ్రప్రదేశ్‌లో రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పనితీరు (ఆర్ఏఎంపి) పథకం కింద ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్-కమ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు (ఈఎస్డీపీలు), ఉద్యమ్ వర్క్ షాప్, ఎంఎస్ఎంఈ సర్వే, ఇన్సెంటివ్ రిలీజ్, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు స్థల సేకరణ తదితర అంశాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువమందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అందుకనుగుణంగా యువతకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో జరుగుచున్న పిఎం విశ్వకర్మ యోజన స్టేజ్ 1 వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కుకు అవసరమైన స్థల సేకరణ, ప్రతిపాదనలు సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ శ్రీనివాస రావు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

## - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్




**కనిగిరి ఆర్సీఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 25**

మలేరియా రహిత సామాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కనిగిరి మున్సిపల్ షేక్ అబ్దుల్ గఫార్, డిప్యూటీ డిఎంహెచ్వో డా. సృజన అన్నారు. శుక్రవారం జాతీయ మలేరియా దినోత్సవం సందర్బంగా జిల్లా మలేరియా అధికారి ఎన్ మధుసూదన్ రావు ఆదేశాలు ప్రకారము కనిగిరి పట్టణంలో జాతీయ మలేరియా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సృజన మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు. ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం ద్వారా ఒకరి నుండి మరొకరికి ఈవ్యాధి కారక పరాన జీవి ప్లాస్మోడియం ద్వారా వ్యాప్తి చెందుతుందని చలి మరియు వణుకుతో కూడిన జ్వరము సరియైన వ్యాధి నిర్ధారణ చికిత్స లేకపోతే నెలలు తరబడి బాధిస్తుంది దోమ కుట్టిన నుండి 8 నుండి 12 రోజుల లోగా వ్యాధి లక్షణాలు బయటపడతాయన్నారు. సరైన సమయంలో రక్త పరీక్షలు చేయించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నపిల్లలు గర్భవతులకు ఈవ్యాధి ప్రమాదకరమైనది అన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఇంటి మురికి కాలువలలో చెత్తాచెదారం వేయకూడదనీ, మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నీరు నిల్వ ఉన్నచోట దోమల ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. ర్యాలీ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు, డిపిఎంవో ప్రసాద్ రెడ్డి, గుడ్ హెల్త్ ఫౌండర్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, రమేష్ బాబు, అర్బన్ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ ఉమామహేశ్వరరావు, పలువురు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాల ఇంటర్న్ షిప్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 25**



జిల్లాలోని పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ఇతర పథకాల గురించి అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రత్యేకంగా "యువ ప్రకాశం" అనే కార్యక్రమాన్ని రూపొందించారు. సదరు యువ ప్రకాశం కార్యక్రమం క్రింద విద్యార్థిని విద్యార్థులు వేసవి కాలం సెలవులను సద్వినియోగం చేసుకునే నిమిత్తం వాటర్ మేనేజ్మెంట్, హెల్త్, పంచాయతీ రాజ్, ఉపాధి కల్పనా అవఖసములు, మహిళా.. శిశు ఆరోగ్య కార్యక్రమాలు, రోడ్లు భవనముల నిర్మాణ రీతులు, నగర అభివృది కార్యక్రమాలు 30 రోజుల ఇంటర్న్ షిప్ ను చేయుటకు అవకాశం కల్పించించారు. ఈ సందర్భంగా ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా చేతుల మీదుగా కలెక్టర్ సమావేశ మందిరం నందు ఆవిష్కరించారు. ఈ ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని జిల్లా లోని ప్రతి విద్యార్థిని విద్యార్థి వినియోగించుకొని తమ భవిషత్ కు బంగారు బాట వేసుకోవాలని అదే విధంగా జిల్లా లోని అన్ని కళాశాలల యాజమాన్యాలు తమ సంస్థలలో చదువుచున్న విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించవలసినదిగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కోరారు. ఈ ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం ముఖ్యంగా సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించబడునని ఈ కార్యక్రమం మే 14, 2025 నుండి జూన్ 13, 2025 వరకు అనగా 30 రోజుల పాటు నిర్వహించబడునని ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు తమ పేర్లను తేదీ: మే 8, 2025 లోగా ఈ లింక్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఈ ఇంటర్న్ షిప్ నోడల్ అధికారి, ముఖ్య కార్యనిర్వహణాధికారి, సెట్, ఒంగోలు పి. శ్రీమన్నారాయణ తెలియజేశారు. ఇతర వివరములకు కార్యాలయపు పని వేళల్లో స్వయంగా కానీ ఫోన్ ద్వారా గాని 9182891095, 9885544154 నందు సంప్రదించాలన్నారు.

## నేడు గిద్దలూరు పట్టణంలో సరఫరాకు అంతరాయం

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 25.**



శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తులు కారణంగా గిద్దలూరు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని డి ఈ శేషగిరిరావు తెలిపారు . పట్టణంలోని స్టేషన్ రోడ్డు నంద్యాల రోడ్డు, మెయిన్ బజార్ ,మార్కెట్ ఏరియా, గాంధీ బొమ్మ, రామాలయం వీధి ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునన్నారు. ప్రజలందరూ సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ బీవి శేషగిరిరావు కోరారు.

## మలేరియా పై విశ్రుత ప్రచారం




**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 25**

మలేరియా దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో మండల హెడ్ క్వార్టర్ లో అవగాహన నిర్వహించడం జరిగింది. దోమలు పుట్టకుండా కుట్టకుండా చేయడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య అధికారి రవి కిరణ్ తెలిపారు. దోమలు కుట్టకుండా ఉండటానికి అందరూ కొత్తగా ఆలోచించాలని అన్నారు. మురికి నీటి నిలువలను పూర్తిగా నిర్మూలించాలని సైడ్ కాలములలో నీరు నిల్వ ఉండకుండా చెత్తాచెదారాలను వేయకుండా అందరూ వ్యక్తిగతంగా ఆలోచించి సహకరిస్తే దోమల నిర్మూలన సాధ్యమవుతుందని వైద్యాధికారి డాక్టర్ కృష్ణ చైతన్య మల్లికార్జునరావు రవి కిరణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులతోపాటు సుబ్బారావు , ఆరోగ్య విస్తరణ అధికారి సురేష్ బాబు ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాసరావు జ్యోతి , సుజాత ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీటీసీ గా అవార్డు అందుకున్న ఆకుపాటి వెంకటేష్

### ఆకుపాటిని అభినందించిన టిడిపి శ్రేణులు,మిత్రులు





**పామూరు, పెన్ పవర్ ఏప్రిల్ 24**

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఎంపీటీసీ గా ప్రకాశం జిల్లా ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు, పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ ఎన్నికయ్యారు. శుక్రవారం మల్లయ్యలింగం భవన్ లో జరిగిన పంచాయతీరాజ్ వేడుకల్లో పంచాయతీ రాజ్ వ్యవస్థాపక జాతీయ ప్రధాన కార్యదర్శి వీరభద్ర చారి చేతుల మీదుగా ఉత్తమ ఎంపీటీసీ గా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ పామూరు పట్టణంలో రెండవ ఎంపీటీసీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో సిమెంటు రోడ్ల నిర్మాణం ,మౌలిక వసతులు, మంచినీటి సమస్య లను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవార్డుకి ఎంపికైన జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంపీపీలు ,జడ్పిటిసిలు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# అల్లినగరంలో గోల్కొండ వారి వివాహ వేడుకలకు హాజరైన వైసిపి నాయకులు

**వైభవంగా జరిగిన అల్లినగరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గోల్కొండ నాయబ్ రసూల్ జేష్ఠ కుమార్తె వివాహ మహోత్సవం.**


**హాజరై వధూవరులను ఆశీర్వదించిన జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు మండల వైసీపీ సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరి తదితరులు.**

**తన విన్యాసాలు, సందడితో ఆలకింపచేసిన పంచ కళ్యాణి గుర్రం.**









**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 25**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గోల్కొండ నాయబ్ రసూల్ జ్యేష్ట పుత్రిక వివాహానికి కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెండ్ల వెంగయ్య చౌదరి, కొమరోలు మండల వైసీపీ కన్వీనర్ మేరుగ రవికుమార్, ఎంపిటిసి సభ్యులు ఎన్ తిరుపతి రాజు, షేక్ మౌలాలి, షేక్ సుభాని, అల్లినగరం ఎంపీటీసీ సభ్యులు జాజం వెంకటరమణ, గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ విభాగం అధ్యక్షులు బంగారు విశ్వరూపం ,అల్లినగరం సర్పంచ్ బంగారు రత్నాలు, ఆమె భర్త వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు. గోల్కొండ నాయబ్ రసూల్ జ్యేష్ఠ కుమార్తె వివాహం శుక్రవారం అల్లినగరం గ్రామంలో వైభవంగా జరిగింది. పెళ్లి వేడుకలకు అధిక సంఖ్యలో బంధుమిత్రులు, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు .ఆ సందర్భంగా పెళ్లి కుమారుడిని నూతన దుస్తులు, షేరాతో అలంకరించి పంచ కళ్యాణి గుర్రంపై మేళతాళాలతో గ్రామంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు . ఊరేగింపు ముగింపులో పంచ కళ్యాణి చేసిన సందడి, విన్యాసాలు వివాహానికి హాజరైన బంధుమిత్రులను, గ్రామస్తులను అలరింప చేశాయి. మండల ప్రభుత్వ ఖాజీ షేక్ ఫక్రుద్దీన్ ,కొమరోలు జామియా మసీదు ఫేష్ ఇమామ్ ,తదితర మత పెద్దలు, వధూవరులకు సంబంధించిన పెద్దలు ఘనంగా నిఖా జరిపించారు. అనంతరం మత పెద్దలు వధూవరుల బంధువులు వైసిపి నేతలు ,వివాహ కార్యక్రమానికి హాజరైన బంధుమిత్రులు ,నూతన వరునికి షాదీ ముబారక్ తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ కార్యక్రమంలో అల్లినగరం పంచాయతీలోని

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు



**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 25**

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే సహించేది లేదని ఎస్సై అనూక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ శివారూ ప్రాంతంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు తప్పవని, మద్యం సేవించడం చట్టరీత్య నేరమని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అలా నడిపినట్లైతే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.మైనర్స్ వాహనాలు నడపడం వలన ఆక్సిడెంట్ లు జరగడానికి అవకాశం ఉంటుందని కావున వారికి వాహనాలు ఇవ్వడం నేరమని అలా దొరికితే తల్లిదండ్రుల మీద కేసులు నమోదుచేస్తామని తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఎన్.ఎస్.ఎస్ ఇంచార్జ్ శ్రీవిద్య**





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 25**

వ్యవసాయ కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్.ఎస్.ఎస్ ఇన్చార్జ్ పి. శ్రీవిద్య అన్నారు.జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో భాగంగా కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగోవ సంవత్సరం చదువుతున్న విద్యార్ధులు శుక్రవారం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవిద్య మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలియజేశారు. కళాశాల ఆవరణంలో విద్యార్దులు పిచ్చిమొక్కలు తొలగించి పరిశుభ్రం చేశారు.

## పహల్గామ్ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్25**



పహల్గామ్ ఉగ్ర దాడి అనాగరికము మరియు హేయమైనచర్యగా పామూరు మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్ అన్నారు. ప్రపంచ మానవాళి శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెంది నాగరిక జీవతము వైపు పయనిస్తూన్న సమయములో ఇలాంటి అమానవీయ చర్చలు, మనిషి తోటిమానవును చంపడము రాక్షస చర్యగా భావించ వలసియున్నది. ఇలాంటి చర్యలకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. తోటి మానవుని చంపే హక్క మానవునిక లేదని ఇస్లాం మతము బొదిస్తున్నదని. దీనిని ఉగ్రవాద చర్చగానే చూడాలని వారు ఏమతము వారైన శిక్షించవలిసి నాదేనని మనది ప్రపంచానికి శాంతి సందేశము. నందించిన బుద్ధుడు జన్మించిన దేశమని కాని తప్పు చేసిన వారిని మన జోలికి వచ్చిన వారిని సమైక్యముగా శిక్షించాలని షేక్. ఖాజా నాయబ్ రసూల్ అన్నారు.

# గోల్కొండ వారి వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

**అన్నా రాంబాబుకు స్వాగతం పలికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించిన గోల్కొండ బ్రదర్స్.**

**వివాహ మహోత్సవానికి హాజరైన అన్నా రాంబాబుకి ధన్యవాదాలు తెలిపిన వధువు తండ్రి నాయబ్ రసూల్, గోల్కొండ బ్రదర్స్ వైసీపీ నేతలు .**







**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 25**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో శుక్రవారం జరిగిన గోల్కొండ వారి వివాహ మహోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి అన్న రాంబాబు కొమరోలు జడ్పీటీసి సభ్యులు సారే వెంకట నాయుడు, కొమరోలు మండల సీనియర్ వైసీపీ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి ,ఎంపిటిసిలు షేక్ మౌలాలి, షేక్ సుభాని ,ఎన్ తిరుపతి రాజు, జాజంవెంకటరమణ తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అల్లినగరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గోల్కొండ నాయబ్ రసూల్ జేష్ట పుత్రిక వివాహం శుక్రవారం ఆ గ్రామములో వైభవంగా జరిగింది .నిఖా సమయానికి హాజరు కాలేకపోయిన మాజీ శాసనసభ్యులు అన్న రాంబాబు సాయంత్రం హాజరై వధూవరును ఆశీర్వదిస్తానని ఫోన్ ద్వారా వధువు తండ్రి నాయబ్ రసూల్ తెలియజేశారు.

ఆ మేరకు శుక్రవారం సాయంత్రం అల్లినగరం గ్రామానికి చేరుకున్న మాజీ శాసనసభ్యులు అన్న రాంబాబుకు, జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరికి ఆ గ్రామ వైసీపీ నాయకులు, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు బంగారు విశ్వరూపం, అల్లినగరం గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు, ఎంపిటిసి సభ్యులు జాజం వెంకటరమణ, ఆ గ్రామ వైసిపి నాయకులు గోల్కొండ బ్రదర్స్ అబ్దుల్ సుభాన్, చాంద్బాషా ,అబ్దుల్ సత్తార్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ స్మైల్ రహంతుల్లా, గఫూర్, మజీద్, అలీ అహ్మద్ ,రసూల్, మెకానిక్ రసూల్ ,జిలాని, రఫీ, ఖయ్యూం భాష ,తదితరులు ఘన స్వాగతం పలికి మేళతాళాలతో కళ్యాణ వేదిక వద్దకు చేర్చారు .ఆ సందర్భంగా అన్నా రాంబాబుకి వధువు తండ్రి నాయబ్ రసూల్ తదితర గోల్కొండ బ్రదర్స్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి తేనేటి విందు ఏర్పాటు చేశారు. అనంతరం అన్నా రాంబాబు నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తన కుమార్తె వివాహానికి తన ఆహ్వానాన్ని మన్నించి హాజరైన అన్న రాంబాబుకు వధువు తండ్రి నాయబ్ రసూల్ ,తో పాటు గోల్కొండ బ్రదర్స్ ధన్యవాదాలు తెలిపారు .ఆ కార్యక్రమంలో వైసీపీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న రాంబాబుకు ఘనంగా వీడ్కోలు పలికారు.

# కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తూ తెలుగుదేశం క్యాండిల్ ర్యాలీ

## టెర్రరిజాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం..

**గిద్దలూరు పెన్ పవర్, ఏప్రిల్ 25**

కాశ్మీర్‌లోని పహల్గాం లో పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని గిద్దలూరు లో ఎమ్మెల్యే అశోకరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి కార్యకర్తలు క్యాండిల్ లతో శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసం నుండి రైల్వేస్టేషన్ సమీపంలో ని బుద్ధుని విగ్రహం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణం అధ్యక్షులు ఖాదర్ సారథ్యంలో సాగింది. దేశ సమైక్యతను చాటాలని వారు నినాదాలు చేశారు. కాశ్మీర్ లోని హవల్ గాం వద్ద పర్యాటకులపై జరిగిన దాడిని నిరసిస్తూ పెద్ద నినాదాలు చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయక పర్యాటకులను హతమార్చిన ప్రతి పౌరుడు ఈ దాడిని ఖండించాలన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. పర్యాటక ప్రదేశం అయినా కాశ్మీర్ పర్యాటకుల మీద కక్షపూరితంగా ఉగ్రవాదులు దాడులు చేయడం అనేది చాలా దారుణమైన విషయం



అన్నారు .దేశంలో ఉన్న ఉగ్రవాదులను అణిచివేయాలని డిమాండ్ చేశారు ఉగ్రవాద నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం మరిన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు. ఉగ్రవాదుల నిర్మూలనకు ప్రపంచంలోని అన్ని దేశాలు మరింత కట్టుదిట్టంగా పనిచేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఉగ్రదాడి హేమం అని ఇటువంటి దాడిని ముక్తకంఠంతో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఖండించాలన్నారు.

## వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా (జనరల్ సెక్రెటరీ) కేతు మాల్యాద్రి రెడ్డి నియామకం

**కేతును అభినందించిన వైసిపి శ్రేణులు**



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 24**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా (జాయింట్ సెక్రెటరీ) కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు కేతు మాల్యాద్రి రెడ్డి ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కేతు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి వైయస్ జగన్మోహన్ రెడ్డి సముచిత స్థానం కల్పిస్తాడని ఆయన అన్నారు. భవిష్యత్తు ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో విజయ డంకా మోగించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి కి వైసీపీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు.

## టూరిస్టులపై తీవ్రవాదులు కాల్పుల్లో మరణించిన భారతీయులకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నివాళులు




**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 24**

కేంద్ర ప్రభుత్వం నిఘా వైఫల్యాల ఫలితమే తీవ్రవాదులు పెట్రేగి టూరిస్టులపై తీవ్ర వాదులు కాల్పులు జరిగాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ మాట్లాడు తూ..గత మూడు సంవత్సరాలుగా ఆర్మీ రిక్రూమెంట్ లేని కారణంగా నిఘా సంస్థలు తీవ్రవాదులు దాడులు జరుగుతాయి హెచ్చరించిన ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో లో పం జరిగిందని దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని 350 ఆర్టీ కల్ రద్దు పెద్ద నోట్లు రద్దు వల్ల దేశ లో తీవ్రవాదం నశిస్తుందని చెప్పిన కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రధానమంత్రి హోం శాఖ మంత్రి చెప్పిన ఆచరణలో జరగలేదని తీవ్రవాదం స్థానిక ప్రజానీకాన్ని భాగస్వాములు చేయాలని తీవ్రవాదా చర్యలకు పాల్పడ్డ వారిని కఠినంగా చర్యలు తీసుకొని తీవ్రవాదాన్ని అంతం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి ఖాదర భాష అధ్యక్షత వహించారు జిల్లా కమిటీ సభ్యులు. మాల్యాద్రి ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేశ్వర్లు శ్రీ కళాపక్ష వై వి నారాయణ రబ్బాని షేక్ ఖాదర్ నిషా మదారమ్మ రామయ్య షేక్ మహాపీర నాయభా తదితరులు పాల్గొన్నారు.

## పాత స్పౌజ్ పెన్షన్స్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**ఎంపీడీవో బ్రహ్మయ్య**

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 25**

డిసెంబర్ 2023 నుండి అక్టోబర్ నెల 2024 వరకు పెన్షన్ పొందుతూ ఉండి ఎవరైనా భర్త చనిపోయి ఉంటే వారి భార్యకు స్పౌజ్ పెన్షన్ కింద దరఖాస్తు చేసుకోవలని ఎంపీడీవో బ్రహ్మయ్య తెలిపారు కావున అర్హత కలిగిన వారు వారి సచివాలయాల పరిధిలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ఉగ్రవాదుల దాడులను జాతి యావత్తు ఖండించాలి

**– సిపిఎం పిలుపు**




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 25**

కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల చేసినఅమానుష దాడులను యావత్తు ప్రపంచమంతా ఖండించాలని సిపిఎం పిలుపునిచ్చింది. ఈ దాడిని ఖండిస్తూ ఈరోజు సిపిఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల సాగర్ హోటల్ సెంటర్ నందు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు అధ్యక్షత వాయించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి షేక్. మాబు,, కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాద దాడుల్లో 28 మరణించడం బాధాకరం అన్నారు. మరణించిన వారికి సంతాపాన్ని, వారి కుటుంబాలకు సిపిఎం సానుభూతి తెలియజేస్తుందని అన్నారు. లష్కరే తోయిబా ఉగ్రవాదులు గత నెల రోజుల క్రితం దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నారని నిఘా వర్గాల ద్వారా తెలిసినప్పటికీ పర్యాటకులకు భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఉగ్రవాద చర్యలు అణచడానికి తీసుకున్న చర్యలు నామమాత్రంగా ఉన్నాయన్నారు. భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం పూర్తిగా ఉందని అన్నారు. ఆర్టికల్ 371 35ఎ రద్దు చేస్తే ఉగ్రవాద ఘటనలు జరగకుండా ఆగిపోతాయని ప్రజలను నమ్మించి కాశ్మీర్లో కార్పొరేట్లకు భూములు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఓదార్చాల్సింది పోయి ఈ ఘటనను కూడా రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నదని,

నరేంద్ర మోడీ రానున్న బెంగాల్, బీహార్ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. మరణించిన వారి కుటుంబాలు ఓదార్చడానికి ఏమాత్రం ప్రయత్నం చేయలేదు అన్నారు. ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు విరమించుకోవాలని అన్నారు. హిందూ ముస్లిం భాయి భాయి ఐక్యంగా ఉగ్రవాద దాడులను ఎదుర్కోవాలన్నారు. ఉగ్రవాద ఎవరైతే ఈ దాడులకు పాల్పడ్డారో వాళ్ల తక్షణమే అరెస్టు చేయాలని,శిక్షించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తూ వారి కుటుంబాలకి సానుభూతిని సంతాపాలు తెలియజేస్తున్నదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జీ రమేష్, కె రమాదేవి, కాలం సుబ్బారావు, పార్టీ సీనియర్ నాయకులు వై సిద్దయ్య ,నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు , నగర నాయకులు జి ఆదిలక్ష్మి టి మహేష్ పార్టీ సీనియర్ నాయకులు దామా శ్రీనివాసులు, మారెళ్ళ సుబ్బారావు, స్థానికులు, పార్టీ నాయకులు, ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా టెలికాం బోర్డు డైరెక్టర్ గుర్రం మాల్యాద్రికి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ

**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 25**

ప్రజల ధరి ఆత్మబంధువు, పార్టీ కార్యకర్తల కోసం పరితపించే నిస్వార్థమైన నాయకులు, ట్రబుల్ షూటర్, 2024 లో కందుకూరు నియోజికవర్గంలో తెలుగు దేశం పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన జిల్లా టెలికాం బోర్డు డైరెక్టర్ గుర్రం మాల్యాద్రికి గుడ్లూరు మండలానికి చెందిన పలువురు టీడీపీ సీనియర్ నాయకులు, నాయకులు, టీడీపీపార్టీలో కీలక విభాగాల అధ్యక్షులు, గ్రామపార్టీ నాయకులు, పార్టీ అభిమానులు మరియు జనసేన నాయకులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఇటువంటి ఉన్నత శిఖరాలను ఎన్నో అధిరోహించాలని, పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని వారు కోరారు.



# విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది

## దామచర్ల జయలక్ష్మి











**సింగరాయకొండ పెన్ పవర్, ఏప్రిల్ 25:**

సింగరాయకొండలోని స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్ నందు 2025' వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రిన్సిపాల్ లలిత అధ్యక్షతన ప్రారంభమైన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా దామచర్ల జయలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లల అభిరుచులను గుర్తించి, ఒత్తిడి లేకుండా ప్రోత్సహించాలనీ, ఈ స్కూల్ విద్యలో క్రమశిక్షణ, విలువలతో పాటు నైపుణ్యాలను పెంపొందించే దిశగా విశేషంగా పనిచేస్తోందని పేర్కొన్నారు.

కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి మాట్లాడుతూ, విద్య అనేది మార్కులకు మాత్రమే పరిమితముకాదనీ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగు పరచడమే అసలైన లక్ష్యం అని వివరించారు. చైర్మన్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "స్కూల్ ప్రారంభించిన తక్కువ సమయంలోనే తల్లిదండ్రుల నుండి విశేష ఆదరణ లభించడం గర్వకారణం" అని అన్నారు. పి ఎన్ సి ఏ కళాశాల, స్మార్ట్ జెన్ కాలేజీ ప్రిన్సిపాళ్ల సందేశాల అనంతరం విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ వేడుకల్లో తల్లులు కూడా బాలబాలికలతో కలిసి వేదికపై నృత్యాలు చేయడం ఆకర్షణగా నిలిచింది. రాత్రి 9 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమం భోజన విందుతో ముగిసింది. స్కూల్ మేనేజ్మెంట్, ఉపాధ్యాయులు సమన్వయంగా పిల్లలను క్షేమంగా ఇళ్లకు చేర్చారు.




## మార్కెట్ కు అనుగుణంగా

# బేల్స్ తీసుకురావాలి

## పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. విశ్వశ్రీ



**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 25**

మార్కెట్ కు అనుగుణంగా రైతులు పొగాకు బెల్స్ తీసుకురావాలని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వశ్రీ కోరారు.పొగాకు బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్ తేలిక నేలల ప్రాంతీయ అధికారి లక్ష్మణ్ రావు తో కలిసి కందుకూరు లోని రెండు వేలం కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు వేలం జరిగే విధానాన్ని పరిశీలించి బయ్యర్లు రైతులకు మంచి ధరలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రైతులను ఉద్దేశిస్తూ వారు ప్రస్తుత మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని వేలం లో వెళ్ళే బెల్స్ మాత్రమే తీసుకు రావాలని కోరారు. వారు అంతర్జాతీయ స్థాయిలో ఉన్న పొగాకు ఉత్పత్తి నీ వివరించారు.పొగాకు బోర్డు ఎప్పుడూ రైతుల మంచి కోసమే పని చేస్తుందని తెలిపారు. వేలం కేంద్రాల కు వచ్చే ముందు ఒకసారి తమ పొగాకు బేలను సరి చూసుకోవాలని తేమ,వేడి, షాఫ్ట్ లేకుండా చూడాలని అన్నారు. రైతు సోదరులు కచ్చితంగా గ్రేడింగ్ చేయాలని కోరారు. గ్రేడింగ్ సరిగా చేయక పోతే మార్కెట్ జరపడం కష్టం అని చెప్పారు. ఆ తరువాత కంపెనీ ప్రతినిధులతో మీటింగ్ నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని నో బిడ్ లు తగ్గేలా చూడాలని సూచించారు.తదనంతరం పొగాకు బోర్డు సిబ్బంది తో సమావేశం నిర్వహించి వేలం సజావుగా సాగడానికి తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బోర్డు వేలం నిర్వహణ అధికారి రాజగోపాల్, రైతు నాయకులు,రైతులు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.



# ఉగ్రవాదం అంతానికి కఠిన నిర్ణయం తీసుకోవాలి

**– కేంద్ర ప్రభుత్వానికి ముస్లిం ప్రజాసంఘాల ఐక్యవేదిక వినతి**



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 25**

భూతల స్వర్గం లాంటి కాశ్మీర్ కు దేశ నలుమూలల నుంచి పర్యాటకులు వెళ్లి సేదతీరే క్రమంలో పెహల్గాం లో తీవ్రవాదులు విరుచుకుపడి నరమేధం సృష్టించి 27 మంది అమాయక పౌరుల ప్రాణాలు తీయడం అత్యంత అమానవీయ ఘటన అని ఇలాంటి ఉగ్రవాదుల అంతానికి కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకోవాలని ముస్లిం ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు సయ్యద్ సర్దార్ అన్నారు. కశ్మీర్ లోని పెహల్గాం లో పర్యాటకుల మీద తీవ్రవాదుల మారణకాండ ను ఖండిస్తూ కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన 27 మందికి అశ్రునివాళిగా శుక్ర వారం పాతమార్కెట్ సెంటర్ లోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహం వద్ద ముస్లిం ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆద్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ మాట్లాడుతూ హిందువులను టార్గెట్ చేస్తూ కాల్పులు జరిపిన టెర్రరిస్టు లకు ఇస్లాం సమాజానికి ఎటువంటి సంబంధం లేదని వారు అసలు మనిషులుగా గుర్తించటానికి కూడా అనర్హులని అన్నారు. ముస్లిం ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పఠాన్ కరిముల్లా ఖాన్ మాట్లాడుతూ కేవలం హిందూ ముస్లిం ల మధ్య ద్వేషం పెంచటానికి సోదరభావాన్ని దెబ్బ తీయటానికి మతం ముసుగు కప్పుకుని చేసిన ఈ మారణ కాండను భారతీయ ముస్లిం సమాజం తీవ్రంగా ఖండిస్తుందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ముష్కరులను తుడిచిపెట్టే చర్యలు తీసుకోవాలని కోరారు. కాశ్మీర్ లో పర్యాటక రంగం పై ఆధారపడి బ్రతుకున్న యువత ఉపాధిని కోల్పోయారని కేంద్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఖాన్ కోరారు. పెహల్గాం లో ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన పర్యాటకులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు షేక్ కరిముల్లా, షేక్ మహమ్మద్ రఫీ, సయ్యద్ ఇస్మాయిల్, షేక్ రఫీ, షేక్ అబ్దుల్ రవూఫ్, మహమ్మద్ ఆషిక్, షేక్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## సిరిజాహ్నావినీ ఘనంగా సన్మానించిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ

**కావలి పెన్ పవర్ ఏప్రిల్ 25**

కావలి పట్టణంలో ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్యవైశ్య సంఘం ప్రోగ్రాం కన్వీనర్ విట్స్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ వివి సునీల్ కుమార్ కళ్యాణి వారి కుమార్తె సిరి హన్వి ఇంటర్మీడియట్లో 988/1000 వారి కుమారుడు జశ్వంత్ గుప్తా పదో తరగతిలో 583/600 మార్కులతో విజయ దుందుభి మోగించి ఆర్యవైశ్యుల కు వన్నెతెచ్చిన శాలువాతో సత్కరించి, ఘనంగా అభినందించి ఇంకా రాబోవు ఉన్నత చదువులోనూ మంచి ఉన్నత స్థితిలో ఉండాలని వారు వారిని ఆశీర్వదించారు. అనంతరం అమర వేదగిరి మాట్లాడుతూ, భవిష్యత్తులో ఇంకా మంచి ర్యాంకులు సాధించి తల్లిదండ్రుల కు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ సభ్యులు నల్లూరి రోశయ్య, రాజా రమణయ్య, బొగ్గవరపు సత్య, ఎల్లురి రవి,



కందుకూరి సుబ్బు, సత్యనారాయణ బాబు, ఓరిగంటి సురేష్,పొత్తూరు సురేంద్ర, పెండ్యాల వేమారావు, ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు, చిదెళ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# కాశ్మీర్ ఉగ్రదాడి మృతుడి సోమిశెట్టి భౌతికకాయం రాక

## భౌతిక కాయాన్ని మోసిన మాజీ ఏం ఎల్ ఏ రామిరెడ్డి.

## బి.పి.ఎస్ సెంటర్లో మొదలైన మాజీ ఎమ్మెల్యేసమావేశం -నూతన ఉత్సాహంతో వైయస్సార్సీపి కార్యకర్తలు.









**కావలి పెన్ పవర్ ఏప్రిల్ 25**

ఇటీవల జమ్మూ కాశ్మీర్ ఉగ్ర దాడిలో బలైన సోమిశెట్టి మధుసూదన్ రావు భౌతికకాయాన్ని చెన్నై నుంచి కావలికి తీసుకు వస్తున్న క్రమంలో మాజీ శాసనసభ్యులు దగ్గరుండి ఆ పార్థివ దేహాన్ని మో సుకుంటూ వారి గృహానికి రాత్రిపూట చేర్చడం జరిగింది. ఈ విషయం కావలి పట్టణ ప్రజల్లో ఒక ఆలోచన మొదలైంది. "ప్రభుత్వాలు ఎన్నో వస్తుంటాయి పోతుంటాయి కానీ మనుషులు శాశ్వతము" అని రుజువు చేసుకున్న మాజీ శాసనసభ్యులు తనకు అవసరం లేనప్పటికీ అధికారంలో లేనప్పటికీ విషయం తెలుసుకొని బెంగుళూరు నుంచి హుటాహుటిన పార్థివ దేహాన్ని అధికారులతో కలిసి తీసుకురావడం కావలి పట్టణంలోనే చర్చినియాంసంగా మారినది. అనంతరం అధికార పార్టీ డిప్యూటీ సీఎం రావడం అనంతరం మంత్రులు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పరామర్శించడం, అలాగే ప్రభుత్వాధికారులైన కలెక్టర్,సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, మిగతా సిబ్బంది కుటుంబానికి జరగాల్సిన ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. అధికారంలో లేకపోయినప్పటికీ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తను చేసిన పనికి కావలి పట్టణ ప్రజలు ఫిదా.. అవ్వడం, మరుసటి రోజు అంటే శుక్రవారం ఉదయం స్థానిక బి.పి.ఎస్. సెంటర్లో తన అనుచరులతో కలిసి కొద్దిసేపు పాత, కొత్త విశేషాలు చర్చించుకోవడం, అనంతరం అక్కడికి వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో కావలిలోమరల వైసిపి కార్యకర్తలకు నూతన ఉత్సాహం వచ్చినట్లు ఇక్కడి పరిస్థితులను బట్టి చూస్తుంటే తెలుస్తుంది. కావలి పట్టణ ప్రజలు ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన తర్వాత కావలిలో మసుదన్ రావు ఫ్లెక్సీలు మాజీ ఎమ్మెల్యే వేయించడం మధుసూదన్ కుటుంబంకు తను అందించిన సేవలను కావలి పట్టణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఈ విషయం చనిపోయిన మధుసూదన్ రావు బంధువులు కూడా చర్చించుకోవడం విశేషం, పట్టణంలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చక్రం తిప్పబోడుతున్నట్లు సమాచారం. కార్యకర్తలు కూడా మేము సిద్ధం.... అని వారు కూడా నిండు ఉత్సాహంతో ఉరకలు వేస్తున్నారు. మరి రాబోయే మున్సిపల్ ఎన్నికలు పంచాయితీ ఎన్నికల్లో ప్రజలు ఏ విధంగా తీర్పు తీర్చబోతున్నారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభు%బీ%త్వంలో ప్రజలు అసంతృప్తిలో ఉన్నట్లు సమాచారం. కావలి తెలుగుదేశం పార్టీలోనాయకులు, కార్యకర్తలు కొంత అసంతృప్తి ఉన్నట్లు కూడా సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లోప్రజలు ఎటువైపు మొగ్గు చూపుతారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న .... . ఇటు అధికార పార్టీ మరియు ప్రతిపక్షం ఇద్దరు ఒక బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు కావడం ఆర్థికంగా, అంగబలం ఉన్నవారు, మరి ప్రజలు ఎటువంటి తీర్పు ఇవ్వబోతున్నారని విశ్లేషకులు ప్రశ్న.

## వరల్డ్ మలేరియా డే ప్రోగ్రాం
## సీతారామపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



**సీతారాంపురం పెన్ పవర్ -ఏప్రిల్ 25**

ఈ రోజు తేది 25-4-2024 న సీతారామపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో ర్యాలీ ప్రోగ్రాము జరిగినది. మలేరియా అంతము మనతోనే అనే నినాదము తోటి మరియు అందరిలో మార్పు వస్తే మలేరియా అంతము అగును అని వివరించడము జరిగినది. దానికి ప్రతి ఒక్కరు దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా ఉండు టకు ఫ్రై డే డ్రై డే పాటించాలని, నీరు నిలువ లేకుండా చూడవలెను అని చెప్పడము జరిగినది. ప్రతి ఒక్కరు దోమ తెరలు వాడ వలెను అని, కిటికీ లకు మెష్ లు ఏర్పాటు చేసుకొనవలెను అని చెప్పడము జరిగినది. మరియు జ్వరము వచ్చిన వెంటనే ఆసుపత్రి నకు వచ్చి రక్త పరీక్ష చేయుంచు కొనవలెను అని చెప్పడము జరిగినది. రక్త పరీక్ష నందు మలేరియా నిర్ధారణ జరిగితే మలేరియా జ్వరానికి రాడి కల్ ట్రీట్మెంట్ ఇవ్వడము జరుగును అని వివరించడము జరిగినది. ఈ కార్య క్రమములో మజీద్, స్టాఫ్, ఆషా లు పాల్గొన్నారు.

# పేదల ప్రయోజనాల విషయంలో రాజీ వద్దు

## ఎక్కడ అన్యాయంగా జరిగినా పోరాడాలి

## ప్రజా సంఘాలకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపు







**వెంకటాచలం, మనుబోలు,(పెన్ పవర్) ఏప్రిల్ 25**

మనుబోలు మండలం చెర్లోపల్లిలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ. అనంతరం రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభం. సోమిరెడ్డికి ఆత్మీయ ఆహ్వానం పలికిన చెర్లోపల్లి వాసులు. సోమిరెడ్డి మాట్లాడుతూ... చెర్లోపల్లి యవత, విద్యావంతులందరూ కలిసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం.దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులకు నావైపు నుంచి ఓ సూచన, ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, పేదలకు అన్యాయం జరిగితే మీరంతా అండగా నిలవాలి. వైసీపీ పాలనలో జిల్లాలో ఇద్దరు అమాయక దళితులు అకారణంగా ప్రాణాలు కోల్పోయారు. మర్రిపాడులో ఇద్దరు దివ్యాంగులు పోలీసుల వేధింపులతో ప్రాణాలు విడిచారు. అలాంటి ఘటనలు జరిగినప్పుడు దళిత సంఘాల నాయకులు ముందుకు రాకపోవడం బాధాకరం. ఉదయగిరి నారాయణ, దుగ్గిరాల కరుణాకర్ ప్రాణాలు కోల్పోయిన సమయంలో నేను ఢిల్లీ వెళ్లి జాతీయ ఎస్సీ కమిషన్ ను కలిశాను. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ఊరుకోలేదు. మర్రిపాడులో దివ్యాంగుల మృతికి కారణమైన ఎస్సైపై డీజీపీకి ఫిర్యాదు చేసి సస్పెండ్ చేయించాను. సర్వేపల్లిలో గిరిజనులకు చెందిన 6.21 ఎకరాలను పెద్ద రెడ్లు కబ్జా చేస్తే సంఘాలు ఏం చేస్తున్నాయి. వావిలేటిపాడులో ఏడుగురు దళితులకు చెందిన రూ.30 కోట్లు విలువ చేసే ఐదు ఎకరాల భూమి ఓ పెద్ద మనిషి కబ్జా చేస్తే నేను పోరాటం చేసి బాధితులకు ఇప్పించాను. పేదల హక్కుల కోసం ప్రజా సంఘాలు పోరాడాలి...వారికి అండగా నేను ఉంటాను. ఈ విషయంలో రాజీ ప్రసక్తే లేదు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ముందుంటుంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలును జగన్ రెడ్డి ఆపేశారు. దళితుల ఆర్థికాభివృద్ధికి దోహదపడే ఎస్సీ కార్పొరేషన్ ను మూతవేసినా ఎవరూ స్పందించలేదు. హక్కుల కోసం పోరాడటానికి అందరూ సిద్ధంగా ఉండాలి...ప్రతి ఒక్కరిలో చైతన్యం రగలాలి అన్నారు.

## ఉగ్రవాదుల దుశ్చర్యకు నిరసనగా "కావలి బ్యాంక్ అసోసియేషన్" ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో,నల్ల బ్యాడ్జీలతో నిరసన

**కావలి పెన్ పవర్ - ఏప్రిల్ 25**

ఉగ్రదాడిలో మరణించిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ కు నివాళులర్పిస్తూ స్థానిక ట్రంక్ రోడ్ లోని యూనియన్ బ్యాంకు వద్ద బ్యాంకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. భారతీయులపై ఉగ్రదాడులను ఖండించాలని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. హిందువులు అని చెప్పి మరి చంపటం దారుణమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు అండగా ఉండాలన్నారు. ఉగ్రవాదులను హతం చేసి భారతీయుల సత్తా చట్టాలని కోరారు. కావలి వాసి మధుసూదన్ ఉగ్రదాడిలో చనిపోవడం చాలా బాధగా ఉందని ఆయన బంధువు వైవి రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి మధుసూదన్ రావు బంధువు వై వి రావు,యూనియన్ బ్యాంక్ సిబ్బంది వై శివదీప్తి,టి శ్రీనివాసులు,సి హెచ్ మురళి కృష్ణ, ఏ. లక్ష్మి, వై. సురేంద్ర, ఎం ఈశ్వర్, ఎస్ కే ఉమర్ షరీఫ్, పి. మాలాద్రి, జె. శ్రీను, పి. లక్ష్మీనారాయణ, మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది దిలీప్, అపర్ణ, ప్రత్యూష రవికుమార్ ,కృష్ణవేణి, కెవిబిఎల్



బ్యాంక్ సిబ్బంది జి. ప్రమోద్, పి. బాల సతీష్, కే .బాలు, పివి సుధాకర్, కె వి ఎం. కుమార్,కోటక్ మెహేంద్ర బ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగి, ఎస్ శేఖర్ కెనరా బ్యాంక్,యు బి ఐ బ్యాంక్ డి .లక్ష్మయ్య, ఎం తిరుమలరావు,ఇ. రాజేష్, ఏ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు అవగాహన సమావేశం

**వెంకటాచలం, (పెన్ పవర్) ఏప్రిల్ 25**



వెంకటాచలం మండల కేంద్రంలోని శుక్రవారం నెల్లూరు జిల్లా ఐసిడిఎస్ పిడి సువర్ణ సూచనల మేరకు మండలంలో సమైక్య సమావేశం కార్యక్రమంలో ముఖ్య అధ్యక్షులు ఏపిఎం రుక్మిణి, ఏరియా కోఆర్డినేటర్ మధుసూదన్, ఐ సి డి ఎస్ వెంకటాచలం సిడిపిఓ వి విజయలక్ష్మి అధ్యక్షతన వెంకటాచలం మండల సమైక్య నందు సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులకు సమైక్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సీతా లక్ష్మి, సిసిలు వివో లు మరియు గ్రామ సమైక్య అధ్యక్షురాలు పాల్గొన్నారు, సఖి వన్ స్టాప్ నుండి యన్ ప్రశాంతి, మరియు ఐ సి పి ఎస్ నుండి కే సుమ బి శైలజాలు ఈ సమావేశంలో పాల్గొని సిబ్బందికి ఫోక్స్ ఆక్ట్ గురించి, మరియు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 18 112 సైబర్ క్రైమ్ మరియు చైల్డ్ మ్యారేజ్ ప్రోహిబిషన్ఆక్ట్ గురించి వివరించడం జరిగింది. బాల్య వివాహాలు నష్టాలను వాటిని అడ్డుకట్టుటకు అందరూ తీసుకోవాల్సిన చర్యలు, బాల్య వివాహాలు జరిపించిన వారిపై ఎటువంటి చట్టాలు వర్తింపచేస్తారు. వారికి పడే శిక్ష గురించి మరియు జరిమానాలు గురించి వివరించడం జరిగింది. తదుపరి లైంగిక వేధింపుల నుండి ఏ విధంగా రక్షణ కలిగించుకోవాలి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అందరికీ అవగాహన కల్పించడం జరిగింది.

# టెర్రరిస్టుల దాడికి నిరసనగా దిష్టి బొమ్మను దగ్ధం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 25**

టెర్రరిస్టుల దాడికి నిరసనగా చిలకలూరిపేట పట్టణములోని ఎన్నార్టీ సెంటర్ నందు జాతీయ రహదారిపై జనసేనపార్టీ చిలకలూరిపేట సమన్వయకర్త తోట రాజారమేష్ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. అనంతరం జనసైనికులు టెర్రరిస్టుల గడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాజారమేష్ మాట్లాడుతూ దేశములోని ప్రతి ఒక్కరిని కలచివేసిన సంఘటన 28 మంది అమాయకమైన వాళ్ళని టెర్రరిస్టులు చంపడం. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పినట్టు ఈ టెర్రరిస్టులను ఏరిపారయ్యాలి. చనిపోయిన వారికి నివాళులర్పిస్తూ జోహార్లు పలికారు. వారి కుటుంబ సభ్యులకు రాజారమేష్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్



సుభాని, ఖాదర్ భాషా, మునీర్ హసన్, కూరపటి శివశంకర్, లీలా కిషోర్, వీర మహిళలు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# నియోజకవర్గ రైతాంగాన్ని ఉద్యానవన పంటల సాగుదిశగా ప్రోత్సహించండి

**హార్టీ కల్చర్ కు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాల గురించి రైతాంగానికి వివరించి, పంటలు సాగుచేసేలా చూడండి : ప్రత్తిపాటి.**

**ఉద్యానవన శాఖాధికారులతో సమీక్ష సమావేశంలో అధికారులకు పలుసూచనలు చేసిన మాజీమంత్రి....**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 25**

ప్రభుత్వం ఉద్యానపంటలకు అందించే ప్రోత్సాహకాల గురించి తెలియచేసి, నియోజకవర్గ రైతాంగాన్ని ఆ పంటల సాగుదిశగా ప్రోత్సహించాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వచ్చేలా అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు శిక్షణ ఇవ్వాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఉద్యానపంటల సాగుదారులకు ప్రభుత్వం నుంచి అందే రాయితీలు, పరికరాలు, రుణాలపై సంబంధిత శాఖ సిబ్బందితో ప్రత్తిపాటి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చిలకలూరిపేట పరిసర ప్రాంత రైతులు ఎక్కువగా వాణిజ్యపంటలు సాగుచేస్తూ నష్టపోతున్నారని, వారిని ఉద్యానపంటల సాగువైపు మళ్లించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తృణధాన్యాలు, పూలు, పండ్ల తోటల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలు, ఆయా ఉత్పత్తులకు మార్కెట్లో ఉండే గిరాకీ, వాటికి లభించే ధరల వివరాలు రైతులకు తెలియచేయాలన్నారు. ఇప్పటికే కొన్నిగ్రామాల్లో డ్రాగన్, బొప్పాయి సాగు చేపట్టారని, ఆయా పంటల సాగులోని లాభనష్టాలపై అధ్యయనం చేయాలన్నారు. రాయలసీమలో ఉద్యానవన పంటల సాగును ప్రభుత్వం విరివిగా ప్రోత్సహిస్తోందని, భవిష్యత్ లో ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో నీటివసతిఉన్న మెట్టభూముల్లో ఆ దిశగా చర్యలు చేపడుతుందని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉద్యానవన పంటలు సాగుచేసిన రైతులకు ప్రభుత్వం నుంచి రూ. 50లక్షల సబ్సిడీ అందినట్టు, భవిష్యత్ లో అది మరింత పెరిగేలా చూస్తామని ఉద్యానవన శాఖాధికారి విశాల్ మాజీమంత్రికి తెలియచేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీలు, పరికరాలు, ఇతర రాయితీలపై హార్టీకల్చర్ అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని, ఏవైనా సమస్యలుంటే తక్షణమే తనకు తెలియచేయాలని ప్రత్తిపాటి సూచించారు. సమావేశంలో నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, కందిమల్ల రఘురామారావు, సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేయాలన్న

# కుట్రలో భాగమే ఉగ్రదాడి

**పర్యాటకులపై ఉగ్రమూకల పాశవికదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండిస్తోంది: ప్రత్తిపాటి**

**ప్రపంచమంతా ఉగ్రవాద నిర్మూలనపై దృష్టి పెట్టాల్సిన సమయమిది : ప్రత్తిపాటి**

**మోదీ సారథ్యంలోని భారత్ ఉగ్రవాదాన్ని తుదముట్టించడం ఖాయం : ప్రత్తిపాటి**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 25 :**

ప్రపంచం గర్వించేలా ఐకమత్యంతో జీవిస్తున్న దేశ ఔన్నత్యాన్ని విచ్ఛిన్నం చేయాలన్న కుట్రలో భాగంగానే పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పర్యాటకుల్ని పొట్టన బెట్టుకున్నారని, వారి దుశ్చర్యను భారతావని ముక్తకంఠంతో ఖండిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేటలో చౌత్ర సెంటర్, మెయిన్ బజార్ మీదుగా గడియార స్థంభం వరకు శుక్రవారం సాయంతం ప్రజలు, ప్రజాసంఘాల ఆధ్వర్యలో జరిగిన నిరసన ర్యాలీలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి ఉగ్రమూకల దాడిని ఖండించారు. నిరసన ర్యాలీలో కొవ్వొత్తులు చేబూని ప్రజలు , రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల వారు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పహల్గామ్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా పరిగణించాలని, ఉగ్రవాదాన్ని తుదముట్టించడంపై ప్రపంచమంతా ఏకతాటిపైకి రావాల్సిన సమయం వచ్చిందని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వానికి ప్రపంచం దన్నుగా నిలవాలని, అటువంటి మహానాయకుడు తనదేశ రక్షణకోసం నడుం బిగించడాన్ని అన్నిదేశాలు స్వాగతించాలన్నారు. దేశంలోని అన్ని రాజకీయపార్టీలు,



ప్రజాసంఘాలు కూడా ఒకేతాటిపై నిలవడం స్వాగతించాల్సిన విషయమన్నారు. అఖండ భారతావనిపై జరిగిన దాడికి నిరసనగా ప్రజలందరూ పాలకులకు సంఘీభావం తెలపాలని, ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబాలకు అందరూ అండగా నిలవాలని ప్రత్తిపాటి సూచించారు. పర్యాటకుల స్వర్గధామమైన కశ్మీర్ లో దాడిచేస్తే, భారత పర్యాటకరంగం దెబ్బతింటుందనే పిచ్చిఆలోచనతోనే ఉగ్రవాదులు దారుణానికి ఒడిగట్టారని ప్రత్తిపాటి తెలిపారు. నిరసన ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానన్న ప్రత్తిపాటి, రేపటి తరమైన యువత కుల, మతాలకు అతీతంగా భారత ప్రభుత్వానికి మద్ధతుగా నిలవాలన్నారు. జాతీయ భద్రతకు కూటమిప్రభుత్వం కట్టుబడి ఉందని, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం తీసుకునే చర్యల్ని స్వాగతిస్తుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు జయరామిరెడ్డి, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, ఇనగంటి జగదీష్, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు , తోట బ్రాహ్మస్వాములు నాయకులు ప్రజాసంఘాల వారు తదితరులు పాల్గొన్నారు.

# దాతలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజల దాహార్తి తీర్చాలి : మాజీమంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 25**

మండుతున్న ఎండల నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు దాతలు, స్వచ్ఛందసంస్థలు మంచినీటి, మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రజలకు సేవచేయడాన్ని ఒక భాధ్యతగా భావించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని అడ్డరోడ్డు, కళామందిర్ కూడలిలో ప్రభుత్వ ఆదేశాలతో స్థానిక మున్సిపాలిటీ వారు ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాలను శుక్రవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. వేసవికాలం ముగిసేవరకు ప్రజలకు సురక్షితమైన తాగు నీరు అందించాలని ఆయన మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. తాగునీటిని వృథా చేయకుండా, ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వం సూచించిన విధంగా పట్టణంలో సంచరించే మూగజీవాలకు కూడా తాగునీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని, వేసవితాపం నుంచి వాటి ప్రాణాలను కాపాడాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్. శ్రీహరి బాబు, డి.ఈ రహీం, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ నాయకులు టీడీపీ కరీముల్లా, గంగా శ్రీనివాసరావు, తోట సత్యం, అరికట్ల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర వాదం నశించాలి -మేధ శ్రీనివాసరావు



**పెన్ పవర బ్యూరో బాపట్ల ఏప్రిల్ 25**

పెహల్ గ్రామ్ లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా శుక్రవారం నాడు బాపట్ల జమ్ములపాలెం ఫ్లైఓవర్ దగ్గర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా నాయకులు ఇతర లౌకిక ప్రజాస్వామ్యవాదులు అందరు కలిసి కొవ్వొత్తులు వెలిగించి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకుడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశము చాలా ప్రశాంతమైన దేశము భిన్నత్వంలో ఏకత్వం లక్షణాలతో బహుళ జాతులు మతాలు, భాషలు సంస్కృతులు కలిగినప్పటికీ అంతర్లేనంగా మేమంతా భారతీయులం అనే ఆత్మీయ భావన తో విరాజిల్లుతున్న దేశం .ఈమధ్య కొంతమంది మత ముసుగులో తమ రాజకీయ అవసరాల కోసం విద్వేషాలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మధ్య వైషమ్యాలు ర గిలించే విధంగా ప్రవర్తిస్తున్నారు ప్రజలు జాగరుకాతతో దీని గురించి ఆలోచించి భవిష్యత్ తరాలు నష్టపోకుండా ఉండేవిధంగా ఆ మత ముసుగులో ఉన్న విద్రోహ శక్తులను తరిమి కొట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ప్రజలు గమనిస్తే ఎన్నికలు లేదా ఇతర ముఖ్యమైన విశేష సందర్భాల్లో మాత్రమే ఇటువంటి విద్రోహాలు జరగటం గమనించాలి భారతదేశము శాంతికాముక దేశం భారతీయులు శాంతి ప్రియులు ఎట్టి పరిస్థితుల్లో ప్రపంచానికి భారతదేశము తమ ఔన్నత్యాన్ని తెలియజేస్తూ సంఘ విద్రోహ శక్తులను తరిమి కొట్టాలి అమెరికా ద్వంద్వ వైఖరితో మరియు పాకిస్తాన్ ప్రభుత్వము తన స్వార్థం కోసం ఈ విధమైన చర్యలకు పాల్పడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ విలియం బూత్ కళాశాల ప్రిన్సిపల్ ప్రజాస్వామ్య లౌకికవాదులు ఖ లిలు ద్దీన్ మేక తోటి శరత్ ఐజాక్ ప్రవీణ్ ఎల్ఐసి ప్రసాదరావు గొర్ల ఏడుకొండలు షేక్ ఇలియాస్ బోయిన సూరి బాబు వడ్లమూడి వెంకట భాస్కరరావు ఎర్రాకుల వాసు దర్శి భాస్కరరావు కొమ్మన బోయిన ఫణికుమార్ మైనారిటీ సోదరులు నాయకులు పాల్గొన్నారు.



# జాతీయ ప్రాజెక్టుగా రాజధాని..?



**విజయవాడ, ఏప్రిల్ 26, పెన్ పవర్:** నవ్యాంధ్ర రాజధాని అమరావతిని.. ఇప్పటి వరకు ఊహిస్తున్న దానికి భిన్నంగా.. మరింత డెవలప్ చేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు ప్రయత్నాలుచేస్తోంది. దీనిలో భాగంగా.. రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలో ప్రధాన జాతీయ రహదారులతో రాజదానిని అనుసంధానించే ప్రక్రియకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఇది పూర్తయితే.. అమరావతి.. అందరిదీ అనే భావనను మరింత పెంచి.. దీనిని పొరుగు రాష్ట్రాలకు కూడా చేరువ చేయనున్నారు. ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు పెట్టేవారిని ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తోంది. అంతర్జాతీయ విమానాశ్రయం అమరావతిలోనే ఉండేలా చర్యలు తీసుకుంటోంది. దీనికి సంబంధించి మరో 30-40 వేల ఎకరాల భూమిని సేకరించే దిశగా అడుగులు వేసింది. ఇది పూర్తయ్యేందుకు రెండేళ్ళ గరిష్ఠ సమయాన్ని నిర్దేశించుకుంది. ఇక, ఈ క్రమంలోనే రహదారుల విస్తరణకు కూడా.. కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిలో భాగంగా.. చెన్నై-కోల్‌కతా-హైదరాబాద్‌లతో రాజధానిని అనుసంధానించే జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. 2015-19 మధ్యే దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందించినా.. వివిధ కారణాలతో ముందుకు సాగలేదు. కానీ.. ఇప్పుడు దీనిని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. తద్వారా.. రాజధానిని దేశవ్యాప్తంగా.. అన్ని ప్రాంతాలకు అనుసంధానించాలని నిర్ణయించింది. దీనిలో కీలకమైన మూడు రహదారులపై మాస్టర్ ప్లాన్‌రెడీ చేసుకుంది. ఎలివేటెడ్ కారిడార్-5, ఎలివేటెడ్ కారిడార్-13, నేషనల్ హైవే %-% 13లను నిర్మించి..వాటి ద్వారా హైదరాబాద్, చెన్నై, కోలకత వంటి నగరాలకు అమరావతిని కలుపుతారు.. తద్వారా.. దేశవ్యాప్తంగా రహదారి కనెక్టివిటీ మెరుగుపడుతుంది. పలువురుపెట్టుబడి దారులు.. కూడా..ఈ మార్గాలపై ఇటీవల సీఎం చంద్రబాబుతో చర్చించారు.

దీంతో ఈ విషయంపై తాజాగా సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది.అదేసమయంలో కేంద్రానికి కూడా సమాచారం పంపించి.. ఆయారహదారుల నిర్మాణంపై క్లారిటీతీసుకుంటారు. దీంతో అమరావతి రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా మరింత తీర్చిదిద్దాలని చంద్రబాబు భావిస్తున్నారు.

పటేల్ తరహాలో

అమరావతిలో 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతిలోని నీరుకొండపై 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. విగ్రహ బేస్‌లో ఎన్టీఆర్ జీవితం, కళాకృతులు, మినీ థియేటర్ తదితరాలు ఉండనున్నాయి. డీపీఆర్ తయారీకి కన్సల్‌టెంట్ కోసం టెండర్లు ఆహ్వానించారు. నందమూరి తారకరామారావు భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రెండు రోజుల కిందట మునిసిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి గుజరాత్ పర్యటనలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించి వచ్చారు. ప్రాథమిక అంచనాల మేరకు 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇందులో నీరుకొండ ఎత్తు 300 అడుగులు ఉంటుంది. దీని మీద 100 అడుగుల ఎత్తులో బేస్‌ను నిర్మిస్తారు. ఈ బేస్‌లోనే ఎన్టీఆర్ మెమోరియల్ హాల్, ఎన్టీఆర్ మ్యూజియం, ఎన్టీఆర్ జీవిత చరిత్ర తెలుసుకునేలా కళాఖండాలు, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్ ఉంటాయి. ఈ బేస్ పైన 200 అడుగుల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# వంశీ ఇంకెన్నాళ్లు...

**విజయవాడ, ఏప్రిల్ 26, పెన్ పవర్:**
గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టయి దాదాపు డెబ్బయి రోజులు అవుతుంది. అయినా ఆయన ఇంకా జైలులోనే మగ్గుతున్నారు. కేసుల మీద కేసులు ఆయనపై వరస పెట్టి పెడుతున్నారు. అందుకోసమే బెజవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వల్లభనేని వంశీని టీడీపీ కార్యాలయంలో ఉన్న సత్యవర్థన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో వల్లభనేని వంశీని ఈ ఏడాది ఫిబ్రవరి 13న అరెస్ట్ చేశారు. అంటే నేటికి వల్లభనేని వంశీ అరెస్టయి దాదాపు డెబ్బయి రోజులవుతుంది. కొన్ని కేసుల్లో బెయిల్ వస్తున్నా మరికొన్ని కేసుల్లో మాత్రం బెయిల్ లభించడం లేదు. అందుకే ఆయన విజయవాడ జిల్లా జైలులోనే మగ్గిపోతున్నారు.. గన్నవరం పోలీస్ స్టేషన్ లో నమోదైన రెండు కేసుల్లో పీటీ వారెంట్లు జారీ అయ్యాయి. వారెంట్లపై నేడు విచారణ చేపట్టనున్న న్యాయస్థానం నిర్ణయాన్ని వెలువరించనుంది. కేవలం సత్యవర్థన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులతో పాటు గన్నవరం నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్స్ అక్రమ తవ్వకాలపై కూడా కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులోనూ వల్లభనేని వంశీ నిందితుడిగా ఉన్నారు. వీటికి తోడు భూ కబ్జాల ఆరోపణలపై కూడా వంశీపై అనేక కేసులు నమోదు కావడంతో ఒక దాంట్లో బెయిల్ వస్తే మరొక కేసు మెడకు చుట్టుకుంటుంది. ఫిబ్రవరి 13న... వైసీపీ అధికారంలో ఉండగా వల్లభనేని వంశీ వ్యవహరించిన తీరుపై ఆగ్రహంగా ఉన్న కూటమి ప్రభుత్వం వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తుందని ముందే తెలిసినప్పటికీ ఇలా వరస కేసులు వచ్చిపడతాయని ఊహించలేదు. సోషల్ మీడియాలో టీడీపీ క్యాడర్ ప్రభుత్వాన్ని నిలదీస్తుండటంతో ఇక ఫిబ్రవరి 13న పకడ్బందీగా కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. వల్లభనేని వంశీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గన్నవరం నియోజకవర్గాన్ని వదిలేసి హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అక్కడే మకాం వేశారు. అయితే పోలీసులు మాత్రం అన్నికోణాల్లో ఆలోచించి వరస కేసులు నమోదవుతుండటంతో ఇప్పట్లో వల్లభనేని వంశీ బయటకు వచ్చే అవకాశం కనిపించడం లేదు.

తాను వేసిన సింగిల్ బ్యారక్ కాదని, అందరిలోనూ కలిపి ఉంచాలని, బయట నుంచి ఆహారాన్ని తెప్పించుకునేందుకు అవకాశం ఇవ్వాలని వల్లభనేని వంశీ గతంలో న్యాయస్థానాన్నిఆశ్రయించారు. అదే సమయంలో మిగిలిన ఖైదీలతో పాటు తనను ఉంచాలని కూడా కోరారు. తనకు ప్రాణభయం ఉందని కూడా వల్లభనేని వంశీ చెప్పారు. అయితే వరసగా కేసులు నమోదవుతుండటం, ఒక కేసులో బెయిల్ వచ్చినా మరొక కేసులో అరెస్ట్ చేయడానికి పోలీసులు అన్నీ సిద్ధం చేస్తున్నారు. అందుకే వల్లభనేని వంశీ ఇప్పట్లో బయటకు వచ్చేందుకు ఛాన్స్ లేదు. ఇంకా బెజవాడలోని మండుటెండలకు మరికొద్ది కాలం జైలులోనే ఉండి పోవాల్సి పరిస్థితులు ఉన్నాయంటున్నారు.

**కేడర్ లోనూ నిరుత్సాహం**

గత ఏడాది జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఘోరంగా పరాజయం పాలైన వైసీపీని చాలా మంది వదిలేశారు. కీలక రెడ్డి నాయకుల నుంచి అనేక మంది బీసీల వరకు.. కూడా పార్టీకి దూరమయ్యారు. ఈ క్రమంలో ఇప్పుడు కీలకమైన కార్యకర్తల వంతు వచ్చింది. ఏ పార్టీకైనా.. నాయకులతోపాటు.. కార్యకర్తలు చాలా కీలకం. నాయకులు జంప్ చేస్తారు..కానీ.. కార్యకర్తలు మాత్రం ఎంతో కొంత అంకిత భావంతో పార్టీలను అంటిపెట్టుకుని ఉంటారు. ఎన్నికల సమయంలోనూ..వారే కీలకం.ఈ విషయాన్ని గుర్తించే.. దాదాపు అన్ని పార్టీలూ..కార్యకర్తలే తమకు బలమని.. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తామని చెబుతాయి. కార్యకర్తల సెంట్రిక్‌గా అనేక కార్యక్రమాలు కూడా చేపడతాయి. అయితే.. వైసీపీ విషయానికి వస్తే.. కార్యకర్తలనను పక్కన పెట్టిన విషయం తెలిసిందే. గత వైసీపీ హయాంలో వలంటీర్లే సర్వస్వంగా అప్పట్లో సీఎం జగన్ వ్యవహరించారు. ఇది పార్టీకి మేలు చేయకపోగా.. ఓడించేసింది. తద్వారా.. పార్టీ నామరూపాలు లేకుండా పోయిందన్న చర్చ ఉంది.ఇంత పరాభవం తర్వాత.. ఒకటి రెండు సార్లు.. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తున్నానని జగన్ చెప్పుకొచ్చా రు. కానీ..

నెలలు గడిచిపోతున్నా.. ఆయన కార్యకర్తల విషయంలో ఎలాంటి నిర్ణయాలూ తీసుకోవడం లేదు. గుర్తింపు అంతకన్నా లేదు. పైగా.. టీడీపీ సహా కూటమి నాయకులు.. కార్యకర్తలపై పోరాటాలు చేయాలని పిలుపునిస్తున్నారు. ఇదే జరిగితే.. జైలుకు వెళ్తోంది.. కార్యకర్తలు, నాయకులే. కనీసం వారిని పరామర్శించడంలోనూ.. న్యాయపరంగా రక్షణ కల్పించడంలోనూ..వైసీపీ అధినేత విఫలమవుతున్నారు.ఆయా విషయాలను గమనిస్తున్న వైసీపీ కార్యకర్తలు.. ఇప్పుడు ప్లేట్ మార్చేస్తున్నారు. టీడీపీ కానీ.. జనసేన కానీ..కార్యకర్తలకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని వారు గుర్తించారు. సీఎం చంద్రబాబు సైతం..తన ప్రొటోకాల్ ను పక్కన పెట్టి మరీ.. కార్యకర్తలు, నాయకుల ఇళ్లకు వెళ్లి కష్టాల్లో ఉంటున్నవారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు. భరోసా కల్పిస్తున్నారు. ఈ పరిణామాలతో వవైసీపీలో అలజడి రరేగింది. ఇంకా పార్టీని నమ్ముకుని ఇక్కడే ఉంటే కష్టమనిభావిస్తున్న వారు.. జెండా మార్చేసేందుకు రెడీ అయ్యారు. గుంటూరు, కృష్ణా, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక మంది కార్యకర్తలు.. గత రెండు రోజుల్లోనే టీడీపీ, జనసేనల బాటపట్టడం గమనార్హం

# క్రియాశీలక రాజకీయాల్లోకి భువనమ్మ..

**నెల్లూరు, ఏప్రిల్ 25, పెన్ పవర్:**
ప్రజా నాయకుడు.. లేదా నాయకురాలు.. కావడానికి జెండా పట్టుకునే తిరగాల్సిన అవసరం లేదని.. ఈ దేశంలో అనేక మంది నిరూపించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తూ.. ప్రజల మనసుల్లో చోటు దక్కించుకున్నవారు ఎందరో ఉన్నారు. అంత మాత్రాన వారు రాజకీయా ల్లో పాల్గొని పోటీ చేయాల్సిన అవసరం ఉండదు. ఇలాంటి వారిలో నర్మదాబచావో(నర్మదా నదిని రక్షించండి) పేరుతో ఉద్యమించిన మేధా పాట్కర్ వంటివారు ఉన్నారు.ఇప్పుడు అలానే అప్రకటిత ప్రజానేతగా.. సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వర నిలుస్తున్నారు. ఆమె.. ప్రజలకు చేరువ కావడం.. వారి సమస్యలు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. నారా వారి సొంత నియోజకవర్గం కుప్పంలో ఎక్కువగా పర్యటిస్తున్నారు. నెలకు మూడు నుంచి నాలుగురోజుల పాటు అక్కడే ఉంటున్నారు. ఇక్కడ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారు. సాయం చేస్తున్నారు. అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నారు.అంతేకాదు.. ఒక్కకుప్పమే అయితే.. భువనేశ్వరి గురించి.. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. ఎన్టీఆర్ జిల్లా నుంచి ఖమ్మం వరకు కూడా.. ఆమె తన ప్రజా ప్రస్థానాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. కృష్ణాజి ల్లాలోని తన తండ్రి గ్రామం నిమ్మకూరులో పెద్ద ఎత్తున పాఠశాలను నిర్మిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులను ఎంపిక చేసి.. వారికి స్కాలర్ షిప్పులు అందిస్తున్నారు. ఎన్టీఆర్ ట్రస్టును మరింత బలోపే తం చేసి.. పేదలకు, సమాజంలో అణగారిన వర్గాలకు ఆసరా చూపిస్తున్నారు.ఇదంతా స్వచ్ఛంద సేవే కదా.. ప్రజానేత ఎలా అవుతారన్న ప్రశ్నలు సహజం. అయితే.. కేవలం స్వచ్ఛం ద సేవకు మాత్రమే భువనేశ్వరి పరిమితం కాలేదు. అవసరానికి తగిన విధంగా రాజకీయ అవతారం కూడా ఎత్తుతున్నారు. గత ఎన్నికల్లో ఊరూ వాడా ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా.. పీ4 పథకంపై

ఆమె అంతర్గతంగా పారిశ్రామిక వేత్తలతో చర్చిస్తున్నారు. వీరిలో మహిళా పారిశ్రామికవేత్తలను ఒప్పించే పనిలో ఉన్నారు. తద్వారా.. చంద్రబాబు ఆశయాలకు దన్నుగా నిలిచే ప్రయత్నం చేస్తున్నారు. సో.. భువనేశ్వరి రాజకీయ నేత కాకపోవచ్చు.. కానీ, అప్రకటిత ప్రజానేతగా మాత్రం గుర్తింపు పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఇటీవల కుప్పం డిగ్రీ కాలేజీలో భువనేశ్వరి ముఖాముఖిలో పాల్గొన్నారు. డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తోందన్నారు. "వారి స్వలాభం కోసం చాలా మంది మిమ్మల్ని టెంప్ట్ చేస్తారు. చాలా జాగ్రత్తగా ఉండాలి. రోల్ మోడల్ పెట్టుకోవాలి" అని విద్యార్థులకు సూచించారు. ప్రతి పురుషుని సక్సెస్ మహిళతోనే ముడి పడి ఉంటుందన్నారు. "కాలేజ్ డేస్ గుర్తుకు వస్తున్నాయి. ఆషామాషీగా వెళ్లి మీరందరూ చేసేదే నేను కూడా కాలేజ్‌లో చేసేదాన్ని. మిమ్మల్ని చూసి గర్వంగా ఉంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అవర్ ఆంధ్రప్రదేశ్ లీడర్ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మీ హక్కుకోసం నడవాలి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకోసం సంపాదిస్తున్నారు. అది ఈజీ కాదు. హార్డ్ వర్క్. ఏదీ ఫ్రీగా రాదు. కష్టంతోనే వస్తుంది. బాలికలకు పట్టుదల, ధైర్యం, మీమీద నమ్మకం ఉండాలి. పెళ్లి అయ్యేదాకా ఒకటి, తర్వాత మరొకటి. రాజకీయాల్లో బిజినెస్‌లో నన్ను నేను లాక్కుని ముందుకు వెళ్ళాను. మన ధైర్యం మనకుండాలి" అని వెల్లడించారు.ముందు నందమూరి కుమార్తెను.. బాబు భార్య సెకండ్. ఒక మహిళగా నేనేమిటి అనేది నాకు తెలుసు. మనందరిలోనూ ఆ శక్తి ఉంది. ఫోకస్ పనిలోపెడితే ముందుకు వెళ్ళచ్చు. హౌస్ వైఫ్ ఉన్నప్పుడు హెరిటేజ్ చూసుకోమన్నారు. నాకే ఏమీ తెలియదు. ఎండీగా బాధ్యతలు ఇచ్చారు. అందరినీ ఒకటే అనుకున్నాను. జీవితాలు బాగుంటాయి. హార్డ్ వర్క్ మీద నమ్మకం పెట్టాలి. నాన్నకంటే గొప్పవాడివి కావాలి. చేయకపోతే నీ ఫ్యూచర్ ఆగుతుంది అని నా కుమారునికి చెప్పా.

మీ భవిష్యత్తు నీ చేతిలో ఉంది. ఎవరూ రారు. బద్ధకం ఉంటే జీవితంలో ఎదగలేరు. మీరే ఫ్యూచర్ లీడర్స్, ఏ రంగంలోనైనా. డిసిప్లిన్ ముఖ్యం. నాకు డిసిప్లిన్ ఎక్కువ. స్ట్రిక్ట్ నెస్ లేకపోతే నేను ముందుకు వెళ్లలేను. ఉద్యోగాలకు, ఆర్గనైజేషన్ టీమ్ వర్క్ ఉండాలి. అందరూ మనమే అంటేనే భవిష్యత్తు. సంతోషంగా కార్యక్రమం చేపట్టాలి. జీవితంలో టీచర్స్‌ను మరచిపోవద్దు. రెస్పెక్ట్ ఇవ్వాలి వారికి. అందరిలో ఉంటాయి తప్పులు. ఒక వేలు చూపిస్తే 4 వేళ్ళు మనల్ని చూపిస్తాయి. ఇవన్నీ ఎదుర్కొన్నాను నేను. వ్యాపారం, ఉద్యోగం అన్నింటిలోనూ ఆడపిల్ల దేనిలోనూ తక్కువకాదు. నా జీవితంలో చూస్తున్నాను. సోషల్ మీడియా, యూట్యూబ్ మిమ్మల్ని మీ కుటుంబం నుంచి దూరం చేస్తుంది. కుటుంబానికి ఇంపార్టెన్స్ ఇవ్వండి. ఫోన్లు, సోషల్ మీడియా కుటుంబాలకు దూరం అవుతున్నారు" అని తెలిపారు.

## ఏపీఎస్సీఎస్సీలో 18 నోటిఫికేషన్లు

**విజయవాడ, ఏప్రిల్ 25, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అంశం కొలిక్కి రావడంతో ఏపీలో ఉద్యోగ నియామక ప్రక్రియలో వేగం పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష తేదీలు ఖరారయ్యాయి. మెగా డిఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదలైంది.ఎస్సీ వర్గీకరణ అంశం కొలిక్కి రావడంతో ఏపీపీఎస్సీలో పెండింగ్‌లో ఉన్న నోటి ఫికేషన్ల విడుదలకు ఏపీపీఎస్సీ సిద్ధమైంది. ఈ ఏడాది జనవరిలోనే నోటిఫికేషన్లు జారీ చేయాలని భావించినా ఎస్సీ వర్గీకరణ కార్యరూపం దాల్చక పోవడంతో నోటిఫికేషన్లు ఆలస్యమయ్యాయి.ఏపీ ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 866 పోస్టుల భర్తీకి సంబంధించి 18 నోటిఫికేషన్లు ఏపీపీఎస్సీలో పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో అటవీ శాఖకు సంబంధించి 814 పోస్టులున్నాయి.ఎస్సీ వర్గీకరణకు తగ్గట్లు అన్ని శాఖల్లో రోస్టర్ పాయింట్లు ఖరారు చేయాల్సి ఉంది. ఈ కసరత్తు పూర్తవగానే ఏపీపీఎస్సీ నోటి ఫికేషన్ల జారీ చేయాలని భావిస్తోంది.

శాఖల వారీగా భర్తీ చేయనున్న ఉద్యోగాలుఅటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్ పోస్టులు 100 ఉన్నాయి. వీటిలో 30 పోస్టులు క్యారీ పార్వర్డ్ పోస్టులుగా ఉ్నయి.అటవీ శాఖలో బీట్ ఆఫీసర్ అండ్ అసిస్టెంట్ ఆఫీసర్ పోస్టులు 691 ఉన్నాయి. వీటిలో 141 క్యారీ ఫార్వర్డ్ పోస్టులు ఉన్నాయి.

డ్రాఫ్ట్ మెన్ గ్రేడ్-2 టెక్నికల్ అసిస్టెంట్: పోస్టులు 13 ఉన్నాయి.వ్యవసాయ శాఖలో అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులు 10, దేవాదాయ శాఖలో ఈవో పోస్టులు 7, జిల్లా సైనిక సంక్షేమ అధికారుల పోస్టులు 7, ఇంటర్మీడియట్ విద్యలో లైబ్రేరియన్ పోస్టులు 2, ఉద్యానశాకలో హార్టికల్చర్ పోస్టులు 2, మత్స్య శాఖలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు 2, భూగర్భ జలశాకలో టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు 2, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ క్యాటగిరీ 2 పోస్టులు 2, మునిసిపల్ శాఖలో సీనియర్ అకౌంటెంట్ పోస్టులు 11, టైపిస్ట్ పోస్టులు 1, అసిస్టెంట్ మోటర్ వెహికల్ పోస్టులు 1 ఉన్నాయి. వీటితో పాటు పలు క్యారీ ఫార్వార్డ్ పోస్టులు ఉన్నాయి.

## అమల్లోకి ఇంటర్ బోర్డులో సంస్కరణలు

**గుంటూరు, ఏప్రిల్ 25, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యలో పలు సంస్కరణలు తీసుకువస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఐదు సబ్జెక్టులకు బదులు ఆరు సబ్జెక్టులను ఎంచుకోవల్సి ఉంటుంది. అయితే విద్యార్థులు ఎంపిక చేసుకున్న ఆరో సబ్జెక్టులో ఉత్తీర్ణత తప్పనిసరి కాదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో తీసుకువచ్చిన అనేక సంస్కరణలపై సందేహాలు వ్యక్తమవుతుండటంతో బోర్డు ఈ మేరకు స్పష్టత ఇచ్చింది. ఫస్ట్ ఇయర్‌లో పార్ట్ 1 కింద ఇంగ్లిస్ సబ్జెక్టు ఉంటుంది. పార్ట్ 2 కింద తెలుగు, సంస్కృతం, అరబిక్ ఇలా భాష సబ్జెక్టులతోపాటు గ్రూపు సబ్జెక్టులు కూడా ఉంటాయి.పార్ట్ 3లో గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. అభ్యర్థి ఎంపీసీ గ్రూపు ఎంపిక చేసుకుంటే గణితం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. అయితే విద్యార్థి ఎంపీసీ గ్రూపు తీసుకొని గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఇంగ్లిష్, తెలుగు చదువుతూ ఆరో సబ్జెక్టుగా జీవశాస్త్రం తీసుకున్నాడనుకుంటే జీవశాస్త్రంలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సిన అవసరం ఉండదన్నమాట. అంతేకాకుండా ఆరో సబ్జెక్టులో ఫెయిల్ అయినా ఐదు సబ్జెక్టులు పాసైనట్లు మెమో ఇస్తారు. ఒకవేళ ఆరో సబ్జెక్టులోనూ పాసైతే ప్రత్యేకంగా మరో మెమో జారీ చేస్తారు.కానీ పార్ట్2లో తెలుగు, సంస్కృతం, అరబిక్‌లాంటి భాష సబ్జెక్టులతోపాటు గ్రూపు ఆప్షనల్ సబ్జెక్టులు కలిపి మొత్తం 24 వరకు ఉంటాయి. వీటిల్లో ఏ సబ్జెక్టునైనా విద్యార్థి ఎంపిక చేసుకోవచ్చు. ఉదాహరణకు ఎంపీసీ విద్యార్థి గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఆంగ్ల భాష సబ్జెక్టుతోపాటు జీవశాస్త్రాన్ని ఎంపిక చేసుకుంటే జీవశాస్త్రంలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఈ ఐదు సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత తప్పనిసరన్నమాట. వీళ్లు జేఈఈతోపాటు నీట్ పరీక్ష కూడా రాసుకోవచ్చు. ఒకే కోర్సులో ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ చదివేందుకు అర్హత లభిస్తుంది. ఈ మేరకు ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశ పెట్టడంతోపాటు ప్రశ్నపత్రాల విధానాన్ని మార్పు చేశారు. గతంలోలానే ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులు ఉంటాయి. వీటిల్లో పార్ట్ 2లో ఎంపిక చేసిన సబ్జెక్టును చదువుకోవచ్చు. వీటితోపాటు విద్యార్థి ఆసక్తి మేరకు అదనంగా ఆరో సబ్జెక్టు చదువుకోవడానికి వీలుంటుంది.

## బాలినేనికి చిక్కని పట్టు



**ఒంగోలు, ఏప్రిల్ 25, పెన్ పవర్:** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరిపోయారు. అయితే తనకు పట్టున్న ఒంగోలు కార్పొరేషన్ కు చెందిన కార్పొరేటర్లను అయితే తనతో పాటు జనసేనలోకి తీసుకు వచ్చారు. అయితే మరికొందరు కీలక నేతలను పార్టీలోకి తీసుకు రావాలన్న ఆయన ఆలోచన మాత్రం కార్యరూపం దాల్చడం లేదని తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో జనసేనలోకి వచ్చేందుకు ఎవరూ పెద్దగా సుముఖత వ్యక్తం చేయడం లేదని సమాచారం. అందుకే బాలినేని శ్రీనివాసులు రెడ్డి ఎంతగా ప్రయత్నించినా కొందరు నేతలు సున్నితంగా తిరస్కరిస్తుండగా, మరికొందరు నేతలు మాత్రం తాము వైసీపీని వదిలి రాలేమని తెగేసి చెబుతున్నారు. జిల్లాపై పట్టున్న నేతగా... బాలినేని శ్రీనివాసులు రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పటి నుంచే ప్రకాశం జిల్లాను తన చెప్పు చేతల్లో పెట్టుకుని ఉన్నారు. నాడు పీసీసీ చీఫ్ గా, తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సమీప బంధువు కావడంతో ఆయన చెప్పిందే మాట.. చేసిందే శాసనం అన్నట్లు ఉండేది. నాటి నుంచి 2019 ఎన్నికల వరకూ బాలినేని శ్రీనివాసులు రెడ్డి చెప్పిన వారికే టిక్కెట్లు దక్కేవి. అందుకే బాలినేని అందరు నేతలతో టచ్ లో ఉంటారు. వారు కూడా బాలినేని ప్రాపకం కోసం పాకులాడేవారు. అలాంటిది 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత బాలినేని వైసీపీకి రాజీనామా చేయడం, తర్వాత జనసేనలో చేరిపోవడం ఒకరకంగా మిగిలిన నేతలకు కూడా షాకింగ్ కు గురి చేశాయి.కానీ బాలినేని శ్రీనివాసులు రెడ్డి పార్టీని వీడితే అనేక మంది నేతలు కూడా ఆయన వెంట పోలోమంటూ క్యూ కడతారని భావించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా అదే ఊహించారు. అందుకే బాలినేనికి అంత ప్రాధాన్యత ఇచ్చారు. కానీ బాలినేని చేరి నెలలు కావస్తున్నా ఒక్క పేరున్న నేత కూడా ప్రకాశం జిల్లా నుంచి రాకపోవడం జనసేనలోనూ చర్చనీయాంశమైంది. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాలు, హామీలు అమలు చేయకపోవడం, తిరిగి జగన్ పుంజుకునే అవకాశాలుంటాయన్న అంచనాలు వినపడుతుండటంతో నేతలు పార్టీని వీడి వచ్చేందుకు సుముఖంగా లేరని చెబుతున్నారు. బాలినేని వదలకుండా ప్రయత్నిస్తున్నా కార్పొరేటర్లు మినహా మరో ముఖ్యనేత ప్రకాశం జిల్లాలో ఆయన వెంట రాకపోవడానికి ఇదే కారణమని అంటున్నారు. ప్రకాశం జిల్లా రాజకీయాల్లో బాలినేని శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక స్థానం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి.. నాటి వైఎస్ రాజశేఖరరెడ్డి కేబినెట్‌లో మంత్రిగా బాలినేని పని చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆకస్మిక మరణంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడు వైఎస్ జగన్ కాంగ్రెస్ పార్టీని వీడి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించారు.దీంతో బాలినేని సైతం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి.. వైఎస్ జగన్ అడుగులో అడుగు వేసి నడిచారు. ఆయన ఒంగోలు ఎమ్మెల్యేగా ఆరుసార్లు గెలిచారు. ఇక 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి జగన్ కేబినెట్‌లో స్థానం సంపాదించారు. రెండున్నరేళ్ల తర్వాత జగన్ కేబినెట్‌ను పునర్ వ్యవస్థీకరించారు. దీంతో మంత్రి పదవిని బాలినేని కోల్పోయారు.అయితే వైఎస్ జగన్ కుటుంబంతో బాలినేనికి సమీప బంధుత్వం ఉంది. అయినా ఆయన్ని కేబినెట్ నుంచి తొలగించడంతో తీవ్ర మనో వేదనకు గురయ్యారనే గట్టి ప్రచారం అయితే జిల్లా గట్టిగానే సాగింది. అందువల్లే నాటి నుంచి పార్టీ అధిష్టానానికి ఆయన సాధ్యమైనంత దూరంగా ఉన్నారనే చర్చ సైతం సాగింది. ఇక ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారానికి దూరమైంది. ఎమ్మెల్యేగా సైతం బాలినేని ఓటమి పాలయ్యారుపార్టీ వీడేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఇదే విషయాన్ని పార్టీ అధినేత వైఎస్ జగన్ వద్ద కుండ బద్దలు కొట్టారు. బాలినేనికి నచ్చ జెప్పేందుకు పార్టీ అధినేతే కాదు.. అగ్రనేతలు సైతం ప్రయత్నించారు. కానీ బాలినేని మాత్రం వారి సూచనలు సలహాలు పట్టించుకోలేదు

# రో - కో సూపర్ ఫామ్.. ఫ్యాన్స్ రీఎంట్రీ అడిగేలా..



**హైదరాబాద్ పెన్ పవర్:** గతేడాది టీ20 ప్రపంచ కప్‌ను టీమ్ఇండియా కైవసం చేసుకుంది. టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్ రోహిత్ శర్మ. ఇక ఫైనల్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడిన ఆటగాడు విరాట్ కోహ్లీ. అనూహ్యంగా వీరిద్దరూ ఆ వెంటనే పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికేశారు. అంతా షాక్.. ఎందుకలాంటి నిర్ణయం తీసుకున్నారనే చర్చ మొదలైంది. ఇప్పుడు ఐపీఎల్‌లో వారి ఆటతీరు చూశాక.. కాస్త తొందరపడ్డారేమో అనిపిస్తోంది.

**విరాట్ ఇలా...**

ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ రేసులోకి విరాట్ కోహ్లీ దూసుకొచ్చాడు. ప్రస్తుతం 392 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తొమ్మిది మ్యాచుల్లో 65.33 సగటుతో పరుగులు చేయడం గమనార్హం. గత టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లో కోహ్లీ 76 పరుగులు చేశాడు. మిగతా ఏడు మ్యాచుల్లో చేసినవి కేవలం 75 కావడం గమనార్హం. ఆ తర్వాత ఆడిన ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తరఫున రెండో టాప్ స్కోరర్. అది వన్డే ఫార్మాట్. కుదురుకోవడానికి కాస్త సమయం తీసుకోవచ్చు. కానీ, తీవ్ర పోటీ ఉండే ఐపీఎల్‌లో తొలి బంతి నుంచే బాదుడు మొదలుపెట్టాలి. ఈ విషయంలో కోహ్లీ ఒకేసారి రెండు రకాల పాత్రలను పోషించాడు. వికెట్ పడినప్పుడు లేదా సహచర బ్యాటర్ ఎటాకింగ్‌కు వెళ్లినప్పుడు తాను యాంకర్ పాత్ర పోషించాడు. జట్టుకు అవసరమైన సందర్భంలో దూకుడూ ప్రదర్శించాడు. తాజాగా రాజస్థాన్‌పైనా కీలకమైన ఇన్నింగ్స్‌తో కోహ్లీ అదరగొట్టాడు. ఐపీఎల్ 18వ సీజన్‌లో కోహ్లీ తన జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఛాంపియన్‌గా నిలపాలనే ఏకైక లక్ష్యంగా ఆడుతున్నట్లు కనిపిస్తోందని మాజీల అభిప్రాయం. ప్రతి మ్యాచ్‌లోనూ గెలుపు కసి అతడిలో కనిపిస్తోంది.

**రోహిత్ అలా..**

విరాట్‌తో పోలిస్తే రోహిత్ శర్మ ఆటతీరు పూర్తి భిన్నం. ఇద్దరూ ఓపెనర్లుగా వస్తున్నారు. కానీ, విరాట్ ప్రతి బంతిని స్టాండ్స్‌లోకి పంపిద్దామని భావించడు. రోహిత్ మాత్రం మొదటి బంతి నుంచే ఎటాకింగ్ గేమ్ ఆడేస్తాడు. అది కొన్నిసార్లు జట్టుకు మంచి చేసినా.. త్వరగా పెవిలియన్‌కు చేరడం వల్ల వ్యక్తిగతంగా ఎలాంటి ఘనతలు అందుకోలేకపోతుంటాడు. ఈసారి ఐపీఎల్‌లో కూడా రోహిత్ ఇంపాక్ట్ ప్లేయర్‌గానే బరిలోకి దిగుతున్నాడు. ఒక మ్యాచ్‌లో బెంచ్‌కే పరిమితం కావాల్సి వచ్చింది. తొలి ఆరు మ్యాచుల్లో అతడు చేసిన పరుగులు 82 పరుగులు. ఇందులో ముంబయి గెలిచినవి మూడు. ఎప్పుడైతే వరుసగా రెండు హాఫ్ సెంచరీలు చేశాడో.. అక్కడ్నుంచి ముంబయి ప్లేఆఫ్స్ రేసులో ముందుకొచ్చింది. గత రెండు మ్యాచుల్లోనూ ఆ జట్టు విజయం సాధించింది. రోహిత్ వరుసగా 76, 70 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.

**ఆ మాటతో.. ఆశలు**

ప్రస్తుతం రోహిత్, విరాట్ ఫామ్‌ను చూస్తుంటే.. అసలు వీరెందుకు టీ20లను వదిలేశారా? అనిపిస్తోంది. అయితే, గత ఏడాది కొన్ని మ్యాచుల్లో వారి ఆటను చూశాక విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. ఫామ్ తాత్కాలికం.. క్లాస్ శాశ్వతం అనే నానుడి ఇప్పుడు రోహిత్ - కోహ్లీకి సరిగ్గా సరిపోతుంది. రోహిత్ వయసు మరో ఐదు రోజుల్లో 38 ఏళ్లకు చేరుతుంది. కోహ్లీ వయసు ఇంకా 36 ఏళ్లే. గతంలో 40 సంవత్సరాలు వచ్చినా మంచి ఆటతీరు ప్రదర్శించిన క్రికెటర్లను చూశాం. ఇటీవల విరాట్ ఓ మాట అన్నాడు.. ఒలింపిక్స్‌లో టీమ్ఇండియా ఫైనల్‌కు చేరితే తాను ఆడేందుకు సిద్ధంగా ఉంటానన్నాడు. లాస్ ఏంజెలెస్ వేదికగా 2028లో ఒలింపిక్స్ జరుగుతాయి. ఇందులో క్రికెట్‌కు చోటు దక్కిన సంగతి తెలిసిందే. అంటే మరో మూడేళ్లపాటు ఇదే ఫామ్‌ను కొనసాగిస్తూ వెళ్తానని పరోక్షంగా చెప్పినట్లైంది. ఇక రోహిత్ విషయంలో స్పష్టత లేదు. హిట్‌మ్యాన్ తన రిటైర్‌మెంట్‌ను వెనక్కి తీసుకోవడం అసాధ్యమే. ఎన్ని సాధించినా వన్డే ప్రపంచ కప్ గెలిస్తేనే అసలైన మజా వస్తుందని ఇప్పటికే రోహిత్ తన మనసులోని మాట వెల్లడించాడు. అంటే, మరో రెండేళ్ల తర్వాత (2027) జరగబోయే వన్డే కప్ కోసం ఇప్పట్నుంచే రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పుడు వీరిద్దరి ఆటతీరు చూశాక.. వచ్చే ఏడాది పొట్టి కప్ బరిలోకి దిగాలని కోరుకునేవారూ లేకపోలేదు. మరి రో - కో ఏం చేస్తారో చూడాలి మరి..!

# కోహ్లీ గొప్పదనం గురించి మాట్లాడేంత వాడ్ని కాదు: దినేశ్ కార్తీక్

**ఐపీఎల్ తాజా సీజన్ లో రాణిస్తున్న కోహ్లీ**

**కోహ్లీ ఆట పట్ల తపన, పట్టుదలపై దినేష్ కార్తీక్ ప్రశంసలు**

**18 ఏళ్లుగా ఐపీఎల్‌లో కోహ్లీ నిలకడను కొనియాడిన డీకే**

**కోహ్లీని 'సంపూర్ణ ఛాంపియన్' అని అభివర్ణించిన వైనం**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ తాజా సీజన్ లో ఆర్సీబీ స్టార్ విరాట్ కోహ్లీ సూపర్ ఫామ్ లో ఉన్నాడు. అతడి సగటు కూడా ఇతర క్రికెటర్ల కంటే మెరుగ్గా ఉంది. గతరాత్రి రాజస్థాన్ రాయల్స్ తో మ్యాచ్ లోనూ కోహ్లీ 70 పరుగులతో అదరగొట్టాడు. ఈ నేపథ్యంలో ఆర్సీబీ మెంటార్ దినేశ్ కార్తీక్ స్పందించాడు. కోహ్లీ ఘనతల గురించి మాట్లాడేంత వాడ్ని కాదు అని వినమ్రంగా వ్యాఖ్యానించాడు. "విరాట్ కోహ్లీ గురించి ఏమి చెప్పగలం? అతనిలో ఉన్న ఆకలి, పట్టుదల చూస్తుంటే మాటలు రావడం లేదు," అని కార్తీక్ ఫ్రాంచైజీ విడుదల చేసిన ఒక వీడియోలో పేర్కొన్నాడు. "18 ఏళ్లు ఐపీఎల్ ఆడటం ఒక ఎత్తు అయితే, అన్ని సంవత్సరాల పాటు నిలకడగా రాణించడం మరో ఎత్తు" అని కోహ్లీ నిలకడను కార్తీక్ కొనియాడారు. సీజన్ ఆరంభంలో జరిగిన కొన్ని హోమ్ మ్యాచ్‌ల తర్వాత కోహ్లీ తన ఆటతీరుపై లోతుగా విశ్లేషించుకున్నాడని కార్తీక్ వెల్లడించారు. "'బహుశా నేను మరికొంచెం మెరుగ్గా ఆలోచించి ఉండాల్సింది' అని కోహ్లీ నాతో అన్నాడు. తన బ్యాటింగ్ చూసేందుకే ఎంతో మంది అభిమానులు స్టేడియానికి వస్తారనే విషయం అతనికి బాగా తెలుసు" అని కార్తీక్ తెలిపారు. "పరిస్థితులకు తగ్గట్టు అతను మారే విధానం, ఆటను అర్థం చేసుకునే తీరు అమోఘం. అయినా, కోహ్లీ గొప్పదనం గురించి మాట్లాడటానికి నేను చాలా చిన్నవాడిని. అతను ఒక సంపూర్ణ ఛాంపియన్" అని కార్తీక్ కొనియాడాడు.

# పహల్గాం ఎఫెక్ట్.. ఇక భారత్ - పాక్ ఒకే గ్రూప్‌లో తలపడవా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ క్రికెట్‌లో భారత్ - పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఇప్పటికే ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. ఇక భవిష్యత్తులోనూ నిర్వహించే ప్రసక్తే లేదని ఇప్పటికే బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. కేవలం ఐసీసీ ఈవెంట్లలోనే తలపడుతున్నాయి. గ్రూప్ స్టేజ్‌లో భారత్ - పాక్ జట్లను ఉంచితే టోర్నీకి ఆకర్షణగా ఉంటుందనే ఉద్దేశంతో ఐసీసీ నిర్ణయం తీసుకొనేది. అయితే, ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం పాకిస్థాన్‌తో గ్రూప్ స్టేజ్‌లో అస్సలు ఆడకూడదని టీమ్ఇండియా భావిస్తోందనే వార్తలు వచ్చాయి. ఈమేరకు ఐసీసీకి లేఖ రాసినట్లు కూడా తెలుస్తోంది. భవిష్యత్తులో (ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ) ఎప్పుడూ భారత్ - పాక్ జట్లను ఒకే గ్రూప్‌లో ఉంచొద్దని అందులో పేర్కొన్నట్లు సమాచారం. అయితే దీనిపై బీసీసీఐ వర్గాలు స్పష్టత ఇవ్వడం లేదు.

క్రిక్‌బజ్ రిపోర్ట్ ప్రకారం టాప్ బీసీసీఐ అధికారులు ఆ దిశగా ఆలోచన చేసినట్లు కథనాలు వెలువడుతున్నాయి. "దేశవ్యాప్తంగా ఉగ్రదాడిపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. పాకిస్థాన్‌తో క్రికెట్ సంబంధాలు వద్దనే డిమాండ్లూ వస్తున్నాయి. ఇదే విషయంపై బీసీసీఐ టాప్ ఆఫీస్ బేరర్ ఒకరు ప్రస్తావించారు. చాలా సున్నితమైన అంశం కాబట్టి చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకైతే అలాంటి వార్తల్లో నిజం లేదని భావిస్తున్నా. మున్ముందు ఏం జరుగుతుందో చెప్పలేం" అని బీసీసీఐ అధికారి పేర్కొన్నారు.

**ఇవి ఐసీసీ టోర్నీలు..**

ఈ ఏడాది ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీ జరిగిన సంగతి తెలిసిందే. దీనికి పాకిస్థాన్ ఆతిథ్యం ఇచ్చింది. టీమ్ఇండియా మ్యాచులన్నీ దుబాయ్ వేదికగానే నిర్వహించారు. చివరికి భారత జట్టే ఛాంపియన్‌గా నిలిచింది. ఇక పురుషుల విభాగంలో ఈ సంవత్సరం ఐసీసీ ఈవెంట్ లేదు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచ కప్ ఉంది. ఐసీసీ టోర్నీ కాకపోయినా ఆసియా కప్ కూడా అభిమానులను ఆకట్టుకొనే టోర్నీనే. భారతే ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ మ్యాచులను తటస్థ వేదికపై నిర్వహించాలని బీసీసీఐ - ఏసీసీ భావిస్తున్నాయి. ఇక మహిళల ప్రపంచ కప్ సెప్టెంబర్ - అక్టోబర్‌లో జరగనుంది. పాకిస్థాన్ కూడా అర్హత సాధించింది. భారత్‌తో జరగనున్న మ్యాచులను తటస్థ వేదికల్లో నిర్వహిస్తారా? లేదా రద్దు చేస్తారా? అనేది తెలియదు.


**జ్యోతి పూర్వాజ్ చిక్ ఎత్నిక్ లుక్**



# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!

**కంగనా శర్మ ఫ్యాషన్ హద్దులు దాటింది**





రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది. ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు అంటే అమ్మడి మార్కెట్ మీద నమ్మకం తో పాటు కంటెంట్ మీద ఉన్న కాన్ఫిడెంట్ కూడా ఉంటుంది. ఐతే తమన్నా నెక్స్ట్ ఇలాంటి ఫిమేల్ సెంట్రిక్ ప్రాజెక్ట్ లు చేసినా కాస్త జాగ్రత్త పడితే మళ్లీ కెరీర్ జోష్ తెచ్చే రిజల్ట్ అందుకునే ఛాన్స్ ఉంటుంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com